http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

గురువారం 6 మార్చి 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్


పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# మీనాక్షి మార్క్

- ఇక తెలంగాణలో ఆమె చెప్పిందే రూల్
- అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో భేటీ
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు
- పదేళ్లు పార్టీలో ఉన్నవారి లిస్ట్ కోరిన ఇన్‌చార్జ్ మీనాక్షి. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే ప్రాధాన్యత





*తెలంగాణ ఏఐసీసీ ఇంఛార్జ్‌గా మీనాక్షి నటరాజన్ ఇటీవల బాధ్యతలు తీసుకున్న విషయం తెలిసిందే. గాంధీభవన్‌లో అనుబంధ సంఘాల ఛైర్మన్లు, అధ్యక్షులతో ఇవాళ ఆమె భేటీ అయ్యారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ భేటీ జరిగింది. భేటీలో రాష్ట్రంలోని ప్రస్తుత పరిస్థితులు, ముఖ్యమైన అంశాల గురించి మీనాక్షి నటరాజన్ పార్టీ నేతలతో చర్చించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు తమ పనితీరు నివేదకలను ఏఐసీ?సీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ కి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ నేతలకు మీనాక్షి నటరాజన్ దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ నేతలు ఎలాంటి నివేదికలు ఇవ్వకపోయినా ఎవరి పనితీరు ఏంటి అని..? తనకు తెలుసునని చెప్పారు. పని చేస్తుంది ఎవరు..? యాక్టింగ్ చేస్తుంది ఎవరు..? అనేది కూడా తనకు తెలుసని అన్నారు. కీలక నేతలు పార్టీ కోసం సమయం ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ ఆదేశాలు జారీ చేశారు.పార్టీలో ఏం నడుస్తున్నా.. అంతర్గత విషయాలు బయట చర్చ చేయొద్దని హెచ్చరించారు.*

హైదరాబాద్

ఏఐసీసీ కొత్త ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ పనితీరుపై సమీక్షలు నిర్వహించనున్నారు. ఒక్కో లోక్‌సభ నియోజకవర్గ స్థాయిలో పార్టీ పనితీరును తెలుసుకునేందుకు గాంధీభవన్‌లో 4వ తేదీ నుంచి సమీక్షలు నిర్వహించారు. తొలుత మంగళవారం మెదక్, మల్కాజిగిరి పూర్తి చేయగా రెండో రోజు బుధవారం కరీంనగర్, ఆదిలాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నేతలందరితో సమీక్షించారు. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగే సమీక్షలకు.. ఆయా పార్లమెంట్ నియోజకవర్గాల పరిధిలోని - మిగతా3లో

## చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

- రేవంత్ రెడ్డికి చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు
- చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు
- ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు
- కాళేశ్వరం ప్రాజెక్టు కుంగితే రంగనాయకసాగర్‌లోకి నీరు ఎలా వచ్చిందని ప్రశ్న



సిద్దిపేట

చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. - మిగతా3లో



## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..

- స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు
- లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది.
- కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు.
- ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు

## ప్రతిపక్షం కమలమేనా?

- బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా?
- బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా?
- కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు.
- ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు
- తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు
- ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట.




హైదరాబాద్

తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏం జరిగింది? రాబోయే రోజుల్లో రాజకీయ పరిణామాలు ఏ విధంగా ఉండబోతున్నాయి? బీజేపీకి అంతర్గతంగా బీఆర్ఎస్ మద్దతు ఇచ్చినట్టేనా? ఈ ఎన్నికల్లో బోర్లా పడిందెవరు? బీఆర్ఎస్ కోట క్రమంగా బద్దలువుతున్నట్లేనా? అవుననే సంకేతాలు ఆ పార్టీ నేతల నుంచి బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలు దాదాపుగా వెలువడ్డాయి. కరీంనగర్ టీచర్స్ ఎమ్మెల్సీల్లో బీజేపీ మద్దతుదారు మల్క కొమరయ్య గెలిచారు. దీంతో ఆ పార్టీ నేతలు ఫుల్‌ఖుషీగా ఉన్నారు. బీజేపీ గెలుపు తర్వాత మీడియా - మిగతా3లో

## మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు

- కుంభకోణం రూ.64 కోట్లు..
- దర్యాప్తుకు రూ.250 కోట్లు..
- బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు
- దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం
- తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు




## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు

- కొండా సురేఖకు సోనియా గాంధీ లేఖ..
- 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం
- మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ
- తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు



# దిగొచ్చిన ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ



**న్యూయార్క్ :** ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ అమెరికాతో ఖనిజాల, భద్రతా ఒప్పందంపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉన్నామని, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బలమైన నాయకత్వంలో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. శుక్రవారం శ్వేతసౌధంలో ట్రంప్‌తో తన సమావేశం నిరాశపరిచిందని వోలోడిమిర్ జెలెన్‌స్కీ అంగీకరించారు. అయితే ఆయన మరోసారి ఉక్రెయిన్ పట్ల తన నిబద్ధతను వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ జావెలిన్ క్షిపణులను ఇచ్చినందుకు ట్రంప్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే సరైన సమయమని, పరిస్థితులను చక్కదిద్దేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఉక్రెయిన్ శాంతి కోస తన నిబద్ధతను మరోసారి పునరుద్ఘాటించాలనుకుంటున్నట్లు వోలోడిమిర్ జెలెన్‌స్కీ ఒక ప్రకటనలో తెలిపారు. 'మనలో ఎవరూ అంతులేని యుద్ధాన్ని కోరుకోరు. శాశ్వతంగా శాంతిని తీసుకురావడానికి ఉక్రెయిన్ త్వరలో చర్చలకు కూర్చోవడానికి సిద్ధంగా ఉంది. శత్రుత్వానికి ముగింపు పలికేందుకు సత్వర చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. మొదటి దశలో ఖైదీల విడుదల, వైమానిక దాడులను ఆపేందుకు కాల్పుల విరమణ ఉంటుంది. రష్యా కూడా అదే పని చేస్తే యుద్ధాన్ని చల్లార్చవచ్చు. తదుపరి చర్యల కోసం వేగంగా పనిచేయాలని మేం కోరుకుంటున్నాం. బలమైన తుది ఒప్పందాన్ని అంగీకరించడానికి యూఎస్‌తో కలిసి పనిచేస్తాం.' అని చెప్పారు. వోలోడిమిర్ జెలెన్‌స్కీ అమెరికా మద్దతును ప్రశంసించారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వం, స్వాతంత్ర్యాన్ని కాపాడటానికి యూఎస్ ఎంత దోహదం చేసిందో మేం నిజంగా అభినందిస్తున్నామన్నారు. అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌కు జావెలిన్ క్షిపణులను అందించినప్పుడు పరిస్థితులు మారిన క్షణాన్ని మనం మర్చిపోలేమన్నారు. వోలోడిమిర్ జెలెన్‌స్కీ ఖనిజ, భద్రతా ఒప్పందం గురించి మాట్లాడుతూ.. 'ఉక్రెయిన్ ఏ సమయంలోనైనా, ఏ సౌకర్యవంతమైన ఫార్మాట్లోనైనా దానిపై సంతకం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ఒప్పందాన్ని మరింత భద్రత, దృఢమైన భద్రతా హామీల దిశగా ఒక అడుగుగా మేం భావిస్తున్నాం. ఇది సమర్థవంతంగా పనిచేస్తుందని నేను మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాను.' అని చెప్పారు. అయితే సైనికపరంగా ఉక్రెయిన్‌కు వెళ్లాల్సిన సాయాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకున్నారు. తనతో చర్చలు విఫలమైన తర్వాత ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. అయితే దీని తర్వాత కొన్ని గంటల్లోనే ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ దిగివచ్చారు. తమ దేశంలో ఖనిజాలు తవ్వుకునేందుకు ఒప్పందానికి సిద్ధమేనని చెప్పారు.

# మళ్లీ వార్తల్లోకి బోఫోర్స్ కేసు..




బోఫోర్స్ ముడుపుల కుంభకోణం దర్యాప్తు పునఃప్రారంభించేందుకు సీబీఐ రంగం సిద్ధం చేసింది. బోఫోర్స్ లంచం కుంభకోణం దర్యాప్తులో ఇది కొత్త మలుపు కానుంది. ఈ కుంభకోణంలో కీలక సమాచారం సేకరించేందుకు సీబీఐ అమెరికన్ ప్రైవేట్ ఇన్వెస్టిగేటర్ మైఖేల్ హెర్ష్‌మన్‌ను గతంలోనే అభ్యర్థించగా అతడు సానుకూలంగా స్పందించాడు. అనంతరం దీనికి సంబంధించి సీబీఐ అమెరికా అధికారులకు పలుమార్లు లేఖలు పంపినా స్పందన రాలేదు. తాజాగా, మైఖేల్ హెర్ష్‌మన్ నుంచి సాక్ష్యం సేకరించేందుకు కీలక ముందడుగు పడింది. ఇటీవల భారత హోంశాఖ నుంచి అమెరికాకు న్యాయపరమైన అభ్యర్థన లేఖ (లెటర్ రొటేటరీ) పంపేందుకు సీబీఐకి అనుమతి లభించింది. 1980ల నాటి బోఫోర్స్ కుంభకోణం అప్పట్లో దేశంలో అతిపెద్ద సంచలనం. తరచూ దేశ రాజకీయాల్లో వినిపిస్తూనే ఉంటుంది. 39 సంవత్సరాల క్రితం జరిగిన ఈ దర్యాప్తు ఏళ్ల తరబడి నత్తనడకన సాగుతూనే ఉంది. అయితే, తాజాగా ఈ కేసు మళ్లీ వార్తల్లోకెక్కింది. 2017లో ఫెయిర్‌ఫాక్స్ గ్రూప్ చీఫ్ మైఖేల్ హెర్ష్‌మన్ భారతదేశాన్ని సందర్శించినపుడు బోఫోర్స్ కుంభకోణంపై కీలక సమాచారం వెల్లడించారు. విదేశాల్లోని భారతీయులు కరెన్సీ నియంత్రణ చట్టాలను ఉల్లంఘించడంతో.. మనీలాండరింగ్ కేసును దర్యాప్తు చేయడానికి 1986లో కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ తనను నియమించిందని మైఖేల్ హెర్ష్‌మన్ పేర్కొన్నారు. అప్పటి కాంగ్రెస్ (%జశీఅస్త్రతీవం౦%) ప్రభుత్వం ఈ కుంభకోణం దర్యాప్తును పక్కదారి పట్టించిందని.. బోఫోర్స్ కేసుకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని సీబీఐతో పంచుకోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మైఖేల్ హెర్ష్‌మన్ ఆరోపణల ఆధారంగా సీబీఐ తిరిగి ఈ కేసు దర్యాప్తు చేపట్టింది.

**దేశ రాజకీయాల్లో కలకలం రేపిన బోఫోర్స్..**

బోఫోర్స్ కుంభకోణం 1980లలో వెలుగులోకి వచ్చింది. ఆ సమయంలో కేంద్రంలో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్నారు. ఈ కుంభకోణం బయటపడిన తర్వాత రాజకీయంగా తీవ్ర కలకలం చెలరేగింది. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం స్వీడిష్ కంపెనీ బోఫోర్స్‌తో 400 155 ఎం.ఎం. హొవిట్జర్ తుపాకుల కోసం రూ.1,437 కోట్లకు ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంలో రూ.64 కోట్ల లంచం తీసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. కుంభకోణం రూ.64 కోట్లు అయితే దర్యాప్తుకే రూ.250 కోట్లు ఖర్చు చేసింది కేంద్ర దర్యాప్తు సంస్థ. అయినా, ఈ కేసులో లంచాలు చెల్లించినట్లు నిరూపించలేకపోవడంతో.. 2004లో ఢిల్లీ హైకోర్టు తన తీర్పులలో ఒకదానిలో బోఫోర్స్ కేసులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని నిర్దోషిగా ప్రకటించింది. ఈ ఒప్పందంలో మధ్యవర్తి ఒట్టావియో క్వాట్రోచీని కూడా 2011లో కోర్టు నిర్దోషిగా విడుదల చేసింది. 2018లో సీబీఐ ఈ తీర్పులను సుప్రీంలో సవాల్ చేయగా తిరస్కరించింది. కాగా, అజయ్ అగర్వాల్ అనే న్యాయవాది 2005లో వేసిన పిటిషన్‌పై దర్యాప్తు సాగుతూ ఉంది.జ

# ట్రంప్‌ను మించిన సెక్యూరిటీతో ధ్యాన కేంద్రానికి కేజ్రీవాల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల బహిరంగంగా ఎక్కువగా కనిపించడం లేదు. ప్రస్తుతం ఆయన పంజాబ్ రాష్ట్రం హోషియార్‌పూర్‌లోని "విపశ్యన" ధాన్య కేంద్రంలో బుధవారం నుంచి పదిరోజులు పాటు పాల్గొంటున్నారు. తాజాగా ఆయన 'విపశ్యన' ట్రిప్ సైతం రాజకీయ విమర్శలకు దారితీసింది. చుట్టూ కంచుకోట లాంటి భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య ఆయన ధ్యాన కేంద్రానికి వెళ్లడం ఈ విమర్శలకు కారణమైంది. సామాన్యుడనని చెప్పుకుని రాజకీయాల్లోకి వచ్చిన కేజ్రీవాల్ అసలు రూపం మరోసారి బయటపడిందంటూ దీనిపై విపక్షాలు మండిపడుతున్నాయి.

**ట్రంప్‌ను మించిపోయారు**

కేజ్రీవాల్ ట్రిప్ కోసం ఏర్పాటు చేసిన భారీ భద్రతపై ఆప్ రాజ్యసభ ఎంపీ స్వాతి మలివాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో చురకలు వేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్ట్ ట్రంప్ భద్రతతో కేజ్రీవాల్ భద్రతను పోల్చారు. "వీఐపీ సంస్కృతి అంటూ యావత్ ప్రపంచాన్ని ఆడిపోసుకున్న కేజ్రీవాల్ ఈరోజు డొనాల్డ్ ట్రంప్‌కు మించి సెక్యూరిటీ కవర్‌తో తిరిగుతున్నారు" అంటూ ఆమె ట్వీట్ చేశారు.

**వీఐపీ మహరాజా**

కేజ్రీవాల్ 'వీఐపీ మహరాజా'లా తిరుగుతున్నారంటూ బీజేపీ నేత, ఢిల్లీ మంత్రి మంజిందర్ సింగ్ సర్సా వ్యాఖ్యానించారు. ఒకప్పుడు వేగనార్‌లో తిరుగుతూ సాధారణ వ్యక్తిలా నటించిన కేజ్రీవాల్ ఇప్పుడు విపస్యనా ధ్యానకేంద్రానికి భారీ మందీమార్బలంతో వెళ్లడాన్ని ప్రశ్నించారు. ఆయన కాన్వాయ్‌లో బుల్లెట ప్రూఫ్ ల్యాండ్ క్రూయెజర్, 100 మందికి పైగా పంజాబ్ పోలీసు కమెండోలు, జామర్లు, అంబులెన్సులు ఉన్నాయి. ఇదంతా విపాస్యనా కేంద్రానికి ధ్యానం కోసం వెళ్లేందుకు వీఐపీ మహరాజా ట్రీట్‌మెంట్. ఆప్ అసలు రూపం ఏమిటో బయటపడింది. వంచన, హిపోక్రసీ మరోసారి వెల్లడైంది.. అని అన్నారు.

**వంతపాడిన కాంగ్రెస్**

కేజ్రీవాల్ వీఐపీ కల్చర్‌పై కాంగ్రెస్ పార్టీ సైతం విమర్శలు గుప్పించారు. కేజ్రీవాల్ అధికార దాహం గురించి తాను పదేళ్లుగా చెబుతూనే ఉన్నానని, నిరాడంబరత అనేది కేవలం ఒక నాటకమని, అధికారంలోకి వచ్చాక ఆయన విలాసాలకు అంతుండదని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ అన్నారు. మెడిటేషన్ సెంటర్‌కు 100 వాహనాలతో కూడిన కాన్వాయ్‌లో కేజ్రీవాల్ వెళ్లడాన్ని ఆయన నిలదీశారు. కాగా, కేజ్రీవాల్ తన భార్య సునీతతో కలిసి ఈనెల 15 వరకూ ధ్యాన కేంద్రంలో ఉంటారు.

## కుటుంబం తలరాత మార్చిన 'కుంభమేళా'..

## 30 కోట్లు సంపాదన

**లక్నో:** ఇటీవల ముగిసిన మహాకుంభమేళా నిర్వహణపై ఉత్తరప్రదేశ్ ప్రభుత్వంపై విపక్షాలు విమర్శలు గుప్పిస్తున్న వేళ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ దీటుగా బదులిచ్చారు. పడవలు నడిపే కుటుంబాలకు పెద్దగా ఒరిగిందేమీ లేదని సమాజ్‌వాదీ పార్టీ చేసిన విమర్శకు రాష్ట్ర బడ్జెట్‌పై చర్చ సందర్భంగా శాసనసభలో సీఎం యోగి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా సీఎం యోగి మాట్లాడుతూ..'45 రోజులపాటు కనీవినీ ఎరుగని రీతిలో జరిగిన సనాతన ఆధ్యాత్మిక వైభవం మహాకుంభ్‌మేళా. ప్రయాగ్‌రాజ్‌లో ఒక కుటుంబం విజయగాథ చెప్తా. ఆ కుటుంబానికి 130 పడవలు ఉన్నాయి. 45 రోజుల కుంభమేళా రోజుల్లో ఈ కుటుంబం ఏకంగా రూ.30 కోట్ల లాభాలను కళ్లజూసింది. అంటే ఒక్కో బోటు రూ.23 లక్షల లాభాల తెచ్చింది. రోజుల లెక్కన చూస్తే ఒక్కో బోటు నుంచి రోజుకు రూ.50,000 నుంచి రూ.52,000 లాభం వచ్చింది' అని అన్నారు. ఇదే సమయంలో కుంభమేళా వివరాలను యోగి వెల్లడించారు. ఒక్క తొక్కిసలాట ఘటన తప్పితే 45 రోజుల్లో ఏకంగా 66 కోట్ల మంది భక్తులు సంతోషంగా మేళాకు వచ్చి వెళ్లారు. ఒక్క నేరం జరగలేదు. మహిళలపై వేధింపులు, కిడ్నాప్, దోపిడీ, హత్య ఘటన ఒక్కటి కూడా జరగలేదు అని అన్నారు.

వేల కోట్లు పెడితే లక్షల కోట్ల వ్యాపారం..

కుంభమేళాకు ఏర్పాట్లు, రక్షణ, భద్రత తదితరాల కోసం అయిన మొత్తం ఖర్చు రూ.7,500 కోట్లు. 200కుపైగా రోడ్లను వెడల్పు చేశాం. 14 ఫ్లైఓవర్లు కట్టాం. 9 అండర్‌పాస్‌లు నిర్మించాం. 12 కారిడార్లను సిద్ధంచేశాం. దీంతో పలు రంగాల్లో మొత్తంగా ఏకంగా రూ.3 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది. హోటల్ రంగంలో రూ.40,000 కోట్ల వ్యాపారం జరిగింది. ఇక ఆహారం, నిత్యావసరాల విభాగంలో రూ.33,000 కోట్లు, రవాణారంగంలో రూ.1.5 లక్షల కోట్ల వ్యాపారం జరిగింది.

## ఇండియాను 'హిందియా' గా మార్చే ప్రయత్నం..

## కేంద్రంపై నటుడు కమల్‌హాసన్ ఫైర్



త్రిభాషా విధానంపై కేంద్ర ప్రభుత్వానికి, తమిళనాడు ప్రభుత్వానికి మధ్య గత కొన్నాళ్లుగా వివాదం నడుస్తోంది. ఈ వివాదంపై తాజాగా 'మక్కల్ నీది మైయం పార్టీ అధ్యక్షుడు, నటుడు కమల్ హాసన్ స్పందించారు. ఇండియాను 'హిందియా గా ప్రయత్నం జరుగుతోందంటూ ఆయన కేంద్రంపై విమర్శలు గుప్పించారు. అన్ని రాష్ట్రాలు హిందీలో మాట్లాడేలా చేసి, ఎన్నికల్లో మెజారిటీ సాధించాలని కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. మనందరం ఇండియా గురించి ఆలోచిస్తుంటే వారు మాత్రం హిందియా గురించి ఆలోచిస్తున్నారని కేంద్రంలోని బీజేపీ నేతలను ఉద్దేశించి అన్నారు. డీలిమిటేషన్, భాషా అంశాలపై బుధవారం తమిళ పార్టీలు సమావేశమయ్యాయి. ఈ సందర్భంగా ఆమోదించిన తీర్మానాన్ని కేంద్రానికి పంపాయి. 1971 జనాభా లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని ఈ సందర్భంగా సీఎం స్టాలిన్ అభ్యర్థించారు. ఈ సమావేశంలోనే కమల్ హాసన్ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు.

## మహిళ చేతి గాజు చోరీకి డీఎంకే నేత యత్నం..



చెన్నై: ప్రతిజ్ఞ సందర్భంగా మహిళ చేతికి ఉన్న గాజును దొంగిలించేందుకు ఒక నేత ప్రయత్నించాడు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో అధికార పార్టీపై విమర్శలు వెల్లువెత్తాయి. తమిళనాడులోని నీలగిరి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని డీఎంకే సభ్యులు హిందీకి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఒక మహిళ పట్ల అనుచితంగా ప్రవర్తించాడు. ఆమె చేతికి ఉన్న గాజు బయటకు తీసేందుకు, చోరీకి ప్రయత్నించాడు. గమనించిన ఆ కౌన్సిలర్ పక్కన ఉన్న సభ్యురాలు పలుమార్లు అతడ్ని వారించింది. కాగా, తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు కే అన్నామలై ఈ వీడియో క్లిప్‌ను ఎక్స్‌లో షేర్ చేశారు. అధికార డీఎంకే పార్టీపై ఆయన మండిపడ్డారు. 'కూనూర్ మున్సిపల్ కౌన్సిల్‌లోని 25వ వార్డు డీఎంకే కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్, హిందీ వ్యతిరేకత ముసుగులో గాజు దొంగిలించారు. దొంగలను, డీఎంకేను ఎప్పటికీ వేరు చేయలేం' అని ఆరోపించారు. మరోవైపు ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో డీఎంకేపై విమర్శలు వెల్లువెత్తాయి. హిందూ సాంస్కృతి, మతపరమైన అంశాలను ద్రవిడ ఉద్యమం దొంగిలించిందని ఒకరు విమర్శించారు. 'ద్రవిడులు దొంగలు. హిందూ దేవాలయాలు, సంగీతం, నృత్యం, సాహిత్యం ద్రావిడ కళగా మారాయి. తిరువల్లువ నాయనార్‌ను కూడా దొంగిలించారు. మతేతర పండుగగా పొంగల్ మారింది' అని ఒకరు ఆరోపించారు. కాగా, డీఎంకేలో నైతికత లోపించిందని, ఆ పార్టీ నేతలు అవినీతిపరులని మరొకరు విమర్శించారు. మిగతా పార్టీల నేతలు పది శాతం మాత్రమే మహిళలతో తప్పుగా ప్రవర్తిస్తే, డీఎంకేలో 90 శాతం మంది ఇలా దారుణంగా ప్రవర్తిస్తారని ఆరోపించారు. పార్టీ సభ్యురాలి పట్ల ఆ నేత అనుచితంగా ప్రవర్తించడంపై డీఎంకే ఎంపీ కనిమొళిని ఒకరు ప్రశ్నించారు. 'మహిళల చేతులతో ఆడుకునే వారి చేతులు నరకాలి. ఎలాంటి భయం లేకుండా బహిరంగంగా స్త్రీ చేయి పట్టుకునే ధైర్యం అతడికి ఎలా వచ్చింది?' అని మండిపడ్డారు.

## రాహుల్ గాంధీకి కోర్టు రూ.200 జరిమానా..



**లక్నో:** లోక్‌సభలో విపక్ష నేత రాహుల్‌గాంధీకి కోర్టు ఫైన్ విధించింది. స్వాతంత్ర్య సమరయోధుడు వీర్‌సావర్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రాహుల్‌పై పరువు నష్టం దావా కేసు నమోదైంది. అయితే, ఈ కేసు విచారణలో భాగంగా రాహుల్ గాంధీ లక్నోలోని అడిషనల్ చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది. కానీ రాహుల్ కోర్టు విచారణకు గైర్హాజరయ్యారు. రాహుల్ తీరుపై ఏసీజేఎం న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.200 ఫైన్ విధించారు. ఇదే కేసులో ఏప్రిల్ 14న కోర్టు విచారణకు తప్పని సరిగా హాజరు కావాల్సిందేనని ఆదేశాలు జారీ చేశారు.

## పండుగ వేళ ప్రయాణికులకు గుడ్ న్యూస్..



హోలీ పండుగను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకుంటారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరూ రంగులు జల్లుకుంటూ ఎంతో సంతోషంగా దీనిని జరుపుకుంటారు. ఈ పండుగ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ప్రయాణికులకు గుడ్ న్యూస్ చెప్పారు. ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటన విడుదల చేశారు. దీని వల్ల సులభంగా ట్రైన్ టికెట్లు పొందే అవకాశం ఉంటుంది. ఇంతకీ ఏ ఏ రూట్లలో ఈ స్పెషల్ ట్రైన్స్ ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం.. హనుమకొండ జిల్లాలోని కాజీపేట మీదుగా ప్రత్యేక రైళ్లను నడపనున్నారు. ఈ మేరకు దక్షిణ మధ్య రైల్వే శాఖ అధికారులు ఒక ప్రకటన విడుదల చేశారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి కాజీపేట మీదుగా ఢిల్లీ హజరత్ నిజాముద్దీన్ కు ప్రత్యేక రైళ్లను నడిపించనున్నారు. ఈ నెల 6 నుంచి 18వ తేదీ వరకు ఈ స్పెషల్ ట్రైన్స్ నడిపించనున్నారు. 07707 నెంబర్ తో గల రైలు ఈ నెల 6, 12, 16వ తేదీల్లో చర్లపల్లిలో రాత్రి 8.45 గంటలకు బయలుదేరి నిజాముద్దీన్‌కు 8,14,18వ తేదీల్లో తెల్లవారుజామున 1. 30 గంటలకు చేరుకుంటుందని ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8, 14, 18వ తేదీల్లో 07708 నెంబర్ గల రైలు హాజరత్ నిజాముద్దీన్‌లో తెల్లవారుజామున 3.15 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 9.30 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని తెలిపారు. కాజీపేట, రామగుండం, మంచిర్యాల జిల్లా, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రపూర్, నాగపూర్, రాణి కమలపాటి, బీనా, ఝాన్సీ, అగ్రకాంట్, పాల్వాల్ రైల్వే స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. ఈ ట్రైన్‌లో సెకండ్ ఏసి, థర్డ్ ఏసీ స్లీపర్ బోగీలో ఉంటాయి.

# మీనాక్షి మార్క్..

-మొదటిపేజీ తరువాయి

ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీలు, ఇతర ముఖ్యనేతలందరూ రావాలని ఇప్పటికే ఆహ్వానాలు వెళ్లాయి. మీనాక్షి నటరాజన్ ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తరవాత.. నిర్వహించబోతున్న తొలి సమీక్ష సమావేశాలు కావడంతో వీటికి ప్రాధాన్యం ఏర్పడింది. అటు గాంధీభవన్‌కు చాలామంది నేతలు క్యూకడుతున్నారు. ఎమ్మెల్యేలు ఎన్నుకునే ఎమ్మెల్సీ ఎన్నికలకు నలుగురు అభ్యర్థులను ఈ నెల 10లోగా పార్టీ ప్రకటించాల్సి ఉంది. వీటికి సంబంధించి పెద్దసంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు, తమ పనితీరును వివరించేందుకు నేతలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఇటీవల ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలిపింది. ఆ మేరకు కాంగ్రెస్‌లో పదవుల భర్తీ ఉంటుందని నేతలు చెబుతున్నారు. ప్రధానంగా మాల, మాదిగ వర్గాల నేతలకు ఎమ్మెల్సీ టికెట్లు, నామినేటెడ్, మంత్రి పదవుల భర్తీలో ఎస్సీ వర్గీకరణ ప్రకారం ప్రాధాన్యమిస్తారని ప్రచారం జరుగుతోంది. అటు తమకు ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలని రెండు సామాజిక వర్గాల నేతలు డిమాండ్ చేస్తున్నట్టు సమాచారం. మాల, మాదిగలకు సంబంధించి.. ఒక వర్గానికి అవకాశమిస్తే మరో వర్గానికి ప్రభుత్వ సలహాదారు లేదా రాబోయే మంత్రివర్గ విస్తరణలో సర్దుబాటు చేయాలనే డిమాండ్ బలంగా వినిపిస్తోంది. ఇక బీసీలకు ఎమ్మెల్సీ టికెట్లలో రెండు ఇవ్వాలని ఈ వర్గాల నేతలు పట్టుబడుతున్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపిక పూర్తయితే ఏయే వర్గాలకు అవకాశం ఇస్తారనేది తేలుతుంది. ఇటు మిగిలిన సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారని జోరుగా ప్రచారం జరుగుతోంది. పీసీసీ రాష్ట్ర కార్యవర్గ కూర్పు కూడా ఈ నెల 20లోగా పూర్తవుతుందని నేతలు అంచనా వేస్తున్నారు. పార్టీ పరిస్థితులు, సమస్యలు, పరిష్కార మార్గాలపై ఆయా నేతలపై మీనాక్షి నటరాజన్ చర్చించనున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడంతో స్థానిక సంస్థల ఎన్నికలపై ఇప్పటి నుంచే ఆమె ఫోకస్ చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సమావేశాలు



నిర్వహించనున్నారు. దీని తర్వాత జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు కార్యకర్తలతో భేటీ కావాలని భావిస్తున్నట్లు గాంధీ వర్గాలు చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికలు గ్రామ స్థాయిలో జరగడంతో వాటిపై తొలుత దృష్టి పెట్టినట్టు తెలుస్తోంది. గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం అయితే ఓటు బ్యాంక్ చెదిరిపోకుండా ఉంటుందన్నది హైకమాండ్ ఆదేశాలు. ఆ విధంగా ఆమె అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. రాష్ట్ర ఇన్‌ఛార్జిగా నియమితులైన తర్వాత మీనాక్షి నిర్వహిస్తున్న ఫస్ట్ సమీక్ష సమావేశాలు ఇవే. నేతలు సైతం వీటికే ప్రాధాన్యం ఇస్తున్నారు. మరో ఐదు ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. పెద్ద సంఖ్యలో నేతలు టికెట్లు ఆశిస్తున్నారు. కొత్త ఇన్‌ఛార్జిని ప్రసన్నం చేసుకునేందుకు నేతలు సైతం సిద్ధమవుతున్నవారు. దీని తర్వాత సామాజిక వర్గాలకు నామినేటెడ్, మంత్రివర్గ విస్తరణ, పీసీసీ రాష్ట్ర కార్యవర్గ పదవులు ఇస్తారనే వార్తలు లేకపోలేదు. పీసీసీ కార్యవర్గ కూర్పు ఈ నెల 20లోగా పూర్తి అవుతుందని పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. నామినేటెడ్ పదవుల్లో పెండింగ్ లో ఉన్నవాటిని భర్తీ చేయడానికి జిల్లాలవారీగా ఈనెల 10లోగా అర్హులను గుర్తించాలని ఇప్పటికే ఆదేశాలు వెళ్లాయి. దీనిపై ఇన్‌ఛార్జి మంత్రులు ఆయా వివరాలు సేకరిస్తున్నారు. మొత్తానికి పార్టీ బలోపేతంపై చాలా జాగ్రత్తగా అడుగులు వేస్తున్నారు మీనాక్షి నటరాజన్. నామినేటెడ్ పదవుల్లో మిగిలిన వాటిని భర్తీ చేయడానికి జిల్లాల వారీగా ఈ నెల 10లోగా అర్హులను గుర్తించాలని.. ఇన్‌ఛార్జి మంత్రులకు పీసీసీ ఇప్పటికే ఆదేశాలు జారీచేసింది. వారు ఆ వివరాలు సేకరిస్తున్నారు.

# చంద్రబాబు మనుషులే రాష్ట్రాన్ని పాలిస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజలకు నష్టం చేయకూడదని హితవు పలికారు. కాళేశ్వరం అంతా బాగుందని, మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే ఒక బ్లాక్‌లో మాత్రమే పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. కానీ గోరంతను కొండంత చేసి బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోందని, ఇప్పటికైనా పెండింగులో ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని సూచించారు.

కాంగ్రెస్ చేతగానితనం, నిర్లక్ష్యం వల్ల కేంద్రంలో ఉన్న బీజేపీ పక్షపాత ధోరణి వల్ల తెలంగాణకు తీవ్ర నష్టం జరుగుతున్నది



అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డికి కేంద్రాన్ని ఎదిరించే ధైర్యం లేదు, చంద్రబాబును ప్రశ్నించే దమ్ము లేదు అని హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

తెలంగాణ నీటి హక్కుల రక్షణ కోసం కేసీఆర్ ప్రాజెక్టులు కడితే.. రేవంత్ అసమర్థత, చంద్రబాబు కుట్రలతో కేంద్రంలోని బీజేపీ ఆ ప్రాజెక్టుల డీపీఆర్‌లను వెనక్కి పంపింది. నిన్న చంద్రబాబు "కాళేశ్వరం మంచిది.. నేను కాళేశ్వరం ప్రాజెక్టును ఆపే ప్రయత్నం చేయలేదు" అని అన్నారు. అయితే, 2018 జూన్ 13న చంద్రబాబు కేంద్రానికి రాసిన లేఖలో "కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతి ఇవ్వడం పట్ల తీవ్రమైన విచారం వ్యక్తం చేస్తున్నాం" అని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు "కాళేశ్వరం ప్రాజెక్టును అడ్డుకోలేదని" అంటున్నారు అని హరీశ్‌రావు తెలిపారు.

ఒక్క కాళేశ్వరమే కాదు, వారు దత్తత తీసుకున్న పాలమూరు జిల్లాలో కల్వకుర్తి నీటి కేటాయింపులు పెంచితే దాన్ని వ్యతిరేకిస్తూ లేఖ రాసారు. పాలమూరు ఎత్తి పోతల, డిండి ఎత్తిపోతల పథకాలను వ్యతిరేకిస్తూ కేంద్ర ప్రభుత్వానికి చంద్రబాబు లేఖ రాసారు. చంద్రబాబు సీఎం కాగానే తెలంగాణకు చెందిన ఒక్కో ప్రాజెక్టు డీపీఆర్‌లు కేంద్రం నుంచి వాపస్ వస్తున్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం, చంద్రబాబు కేంద్రంలో తన పలుకుబడి ఉపయోగించి డీపీఆర్‌లు వాపస్ వచ్చేలా చేసిండు. రేవంత్ రెడ్డికి బీజేపీని ప్రశ్నించే తెగువ లేదు, తెలివి లేదు. ఈయన చంద్రబాబును ఎదిరించి ప్రాజెక్టులు సాధిస్తారా, అక్రమ ప్రాజెక్టులను ఆపగలుగుతాడా? అని రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# వరంగల్ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు


**వరంగల్ :** రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య సవాళ్లు, వార్నింగులు సహజమే.. అయితే అక్కడ పరిస్థితి డిఫరెంట్‌గా కనిపిస్తోంది. తలతిక్క వేషాలు వేస్తే ఊరుకునేది లేదు. నా అనుచరులను డిస్టర్బ్ చేస్తే సహించేది లేదు.. ఇది ఓ ఎమ్మెల్యే తన సొంత పార్టీ నేతకు బహిరంగంగా ఇచ్చిన వార్నింగ్. ఈ వార్నింగ్ తో ఆ నియోజకవర్గ రాజకీయాలు ఒక్కసారిగా హీటెక్కాయి. దీంతో పార్టీలో ఏం జరుగుతోందో అంటూ చర్చలు మొదలయ్యాయి. ఇంతకీ ఈ మాస్ వార్నింగ్ ఇచ్చిందెవరు..? ఆయనకు ఎందుకని అంత కోపం వచ్చింది? ఓరుగల్లు రాజకీయాలలో ప్రత్యర్థి పార్టీల నేతల మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణలు, వివాదాలు సహజం. కానీ ఓ ఎమ్మెల్యే మాత్రం తన సొంత పార్టీ నాయకునికి బహిరంగంగా వార్నింగ్ ఇచ్చి పొలిటికల్ సర్కిల్స్ లో హీట్ పెంచారు. పిచ్చి పిచ్చి వేషాలు వేస్తే సహించేది లేదని బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఓ ప్రత్యేకత ఉంది. కీలక సంస్థల ప్రధాన కార్యాలయాలు , వరంగల్, హనుమకొండ జిల్లాలకు చెందిన అడ్మినిస్ట్రేటివ్ భవనాలు వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలోనే ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు వరంగల్ పశ్చిమ స్థానం నుండి పోటీ చేసేందుకు ఆశావహులు భారీ స్థాయిలో పోటీపడ్డారు. కాంగ్రెస్ పార్టీ నుండి సుమారు 15 మంది నాయకులు టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. హనుమకొండ డీసీసీ ప్రెసిడెంట్ నాయిని రాజేందర్ రెడ్డి, జంగా రాఘవరెడ్డిల మధ్య టికెట్ పోరు రసవత్తరంగా సాగింది. వరంగల్ పశ్చిమలో తనకు టికెట్ ఇవ్వకుంటే ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఆరు స్థానాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని బహిరంగంగానే జంగా రాఘవరెడ్డి తన అసంతృప్తి వెళ్ళగక్కారు. అయితే చివరకు అధిష్టానం జంగా రాఘవరెడ్డిని కాదని నాయిని రాజేందర్ రెడ్డికి టికెట్ ఇచ్చింది. డీసీసీ పదవి విషయంలోనూ గతంనుండే జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి ల మధ్య వర్గ పోరు నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికలలో నాయిని రాజేందర్ రెడ్డి ఘన విజయం సాధించడంతో జంగా రాఘవరెడ్డి సైలెంట్ అయ్యారు. పార్టీకి డామేజ్ జరగద్దని భావించిన అధిష్టానం జంగా రాఘవ రెడ్డికి పామ్ ఆయిల్ కార్పొరేషన్ ఛైర్మన్



నామినేటెడ్ పదవి కట్టబెట్టింది. ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి అనుచరులు గత కొద్ది రోజుల నుండి సోషల్ మీడియా వేదికగా పార్టీకి నష్టం కలిగేలా ప్రచారం సాగిస్తున్నారట. అంతేకాకుండా స్థానిక ఎమ్మెల్యే నాని రాజేందర్ రెడ్డికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారట. గత పది ఏళ్ల కాలంలో పార్టీ అధికారంలో లేకున్నా అందరినీ కంటికి రెప్పలా కాపాడుకున్నాడని తన సొంత డబ్బులు ఖర్చు పెట్టి పార్టీకి సేవ చేశారని మెసేజ్‌లు ఫార్వర్డ్ చేస్తున్నారట. స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కారణంగా జంగాకు టికెట్ ఇవ్వలేదని మరోసారి అవకాశం ఇస్తామని హైకమాండ్ బుజ్జగించిందని.. అందుకే ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ ఇవ్వాలంటూ కాంగ్రెస్ సేవల గ్రూపులో ప్రచారం చేస్తున్నారట. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ కోసం ప్రచారం చేయడమే కాకుండా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ కాంగ్రెస్ కేడర్ను రెండు వర్గాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నారని నాయని అనుచరు? చెప్పుకుంటున్నారు. జంగాకి ఎమ్మెల్సీ పదవి వస్తే మళ్లీ కాంగ్రెస్ క్యాడర్ రెండుగా చీలిపోతుంది అని ఇద్దరి మధ్య ఆధిపత్య పోరులో పార్టీ మనుగడకే మోసం వస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. గత ఎన్నికలకు ముందు సైతం జంగా రాఘవరెడ్డి టిఆర్ఎస్ నేతలకు అమ్ముడుపోయారని కాంగ్రెస్ అభ్యర్థుల ఓటమికి ప్రయత్నించారని నాయని రాజేందర్ రెడ్డి వర్గం ఆరోపిస్తోంది. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం లో సైతం సొంత పార్టీ అభ్యర్థి అయిన నాయిని రాజేందర్ రెడ్డి ఓటమి కోసం టిఆర్ఎస్ అభ్యర్థితో చేతులు కలిపాడని ఆరోపిస్తున్నారు. అలాంటి వ్యక్తికి ఎమ్మెల్సీ పదవి కట్టబెడితే పార్టీని సర్వనాశనం చేస్తాడని జంగా రాఘవరెడ్డి పై తీవ్ర స్థాయిలో ఫైర్ అవుతున్నారు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి. కాజీపేట పరిధిలోని కొంతమంది నాయకులు జంగా రాఘవరెడ్డి అనుకూలంగా ప్రచారం చేస్తుండడంతో విషయం తెలుసుకున్న నాయని తీవ్రంగా ఫైర్ అయ్యారు. టిఆర్ఎస్ తో చేతులు కలిపి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు చేస్తున్నారని కాంగ్రెస్ కేడర్ను అయోమయానికి గురి చేస్తున్నారని జంగా రాఘవరెడ్డిని తీవ్రస్థాయిలో టార్గెట్ చేశారు. అంతేకాకుండా తనకు ప్రజల్లో మంచి పేరు వస్తుందని బీఆర్ఎస్ నేతలతో కుమ్మక్కై తన వెనుక గోతులు తీస్తున్నారని దుయ్యబట్టారు. ల్యాండ్ కబ్జాలు, సెటిల్మెంట్లు లేకుండా ఇన్నాళ్లు ప్రశాంతంగా ఉన్న నియోజకవర్గంలో తిరిగి దందాలు మొదలు పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నారని.. ఇలా చేస్తే సహించేది లేదని జంగా రాఘవరెడ్డి అనుచరులకు బహిరంగంగానే వార్నింగ్ ఇచ్చారు. మొత్తమ్మీద ఇన్నాళ్లు సైలెంట్ గా ఉన్న జంగా రాఘవరెడ్డి, నాయిని రాజేందర్ రెడ్డి మధ్యలోని వర్గపోరు, ఇప్పుడు మళ్లీ తెరపైకి వచ్చింది. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బహిరంగంగా జంగా రాఘవరెడ్డి, అతని అనుచరులకు వార్నింగ్ ఇవ్వడంతో కాంగ్రెస్ పార్టీలో ఏం జరగబోతుందోననే ఉత్కంఠ మొదలైంది.

## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం

**కరీంనగర్:** కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా అంజిరెడ్డి విజయం సాధించారు. రెండో ప్రాధాన్యత ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపొందారు. మేజిక్ ఫిగర్ చేరుకోక పోయినా బీజేపీ అభ్యర్థికి వచ్చిన 78 వేల పైచిలుకు ఓట్లతో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి ముందు వరుసలో నిలిచారు. కౌంటింగ్ కేంద్రం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి కన్నీటి పర్యంతమై వెళ్లిపోయారు. కాగా, రాష్ట్రంలో రెండు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ



స్థానాలకు జరిగిన ఎన్నికల ఫలితాల్లో ఒకటి బీజేపీ కైవసం చేసుకోగా, మరొకటి పీఆర్‌టీయూ సొంతం చేసుకుంది. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య మొదటి ప్రాధాన్యత ఓట్లతోనే గెలవగా, వరంగల్-ఖమ్మం-నల్లగొండ జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా పీఆర్‌టీయూ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి రెండో ప్రాధాన్యత ఓట్లతో విజయం సాధించారు.

## ప్రతిపక్షం కమలమేనా?

-మొదటిపేజీ తరువాయి

ముందుకొచ్చేశారు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రధాని నరేంద్రమోదీ పట్ల నమ్మకంతో ఈ తీర్పు వచ్చిందన్నారు సంజయ్. ఈ గెలుపు టీచర్లకు, మోదీకే అంకితమన్నారు. ఇది మామూలు విజయం కాదన్నారు. దేశ వ్యాప్తంగా మేధావి వర్గమంతా మోదీ పట్ల నమ్మకంతో ఉన్నారు. బడ్జెట్‌లో ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు వల్లే ఈ తీర్పు ఇచ్చారని చెప్పుకొచ్చారు. ఆనాడు కేసీఆర్ పాలనకు వ్యతిరేకంగా ఎమ్మెల్సీగా ఏవీఎన్ రెడ్డిని గెలిపించారన్నారు కేంద్రమంత్రి సంజయ్. 317 జీవోపై బీజేపీ కార్యకర్తలు చేసిన పోరాటాలు, లాఠీ ఛార్జ్ గుర్తుంచుకున్న ఉపాధ్యాయులు కొమరయ్యను గెలిపించారని తెలిపారు. హేళన చేసిన వారందరీ చెంప చెళ్లుమన్పించేలా తీర్పు ఇచ్చారన్నారు. బండి సంజయ్ చెప్పిన పాయింట్‌లో కీలకమైనది ఉద్యోగులకు పన్ను మినహాయింపు. ఎన్నికల్లో దీని ప్రభావం బాగానే కనిపించింది. ఇది ఎవరు నమ్మినా నమ్మకపోయినా ముమ్మాటికీ నిజం. ఎందుకంటే ఉపాధ్యాయులంతా ఆ పన్ను పరిధిలో వారే కావడం బీజేపీకి కలిసొచ్చింది. మొన్నటికి మొన్న ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపుకు పన్ను సడలింపు కలిసి వచ్చిందని కొందరు ఆ పార్టీ నేతలు బలంగా చెప్పారు కూడా. ఇక్కడా అలాంటి ఫలితమే పునరావృతమైందిఇక్కడ బీజేపీ గెలిచిందని చెప్పడం కంటే.. బీఆర్ఎస్ కోటకు బీటలు పడుతున్నాయని అంటున్నారు. సింపుల్‌గా చెప్పాలంటే నార్త్ తెలంగాణలో బీజేపీ తన జోరును కొనసాగించింది. అసెంబ్లీ, లోక్‌సభ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో జోరు కొనసాగించింది. ఒకప్పుడు అక్కడ బీఆర్ఎస్ చాలా బలంగా ఉండేది. ఇప్పుడు చతికిలపడిపోయింది. ఇలాంటి ఫలితాలు వస్తాయని ముందుగానే కారు పార్టీ భావించి, ఎన్నికల నుంచి తప్పుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో బీఆర్ఎస్ కీలక నేతలు సమావేశాలు నిర్వహించారు. తమ ఓటు బ్యాంకు ఈసారి బీజేపీకి వేయాలని సంకేతాలు ఇచ్చారనే వాదనలు సైతం లేకపోలేదు. ఈ క్రమంలో బీజేపీ గెలిచిందని మరోవైపు వినిపిస్తున్నమాట. టీచర్ ఎమ్మెల్సీపై అధికార కాంగ్రెస్ పెద్దగా ఫోకస్ చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ తీసుకొచ్చిన జీవో 317 పై వ్యతిరేకంగా ఉపాధ్యాయుల హక్కుల కోసం పోరాడుతున్నాయి. బీజేపీ గెలుపు వెనుక ఇది కూడా ఓ కారణమని అంటున్నారు. ఈ విషయంపై అధికార కాంగ్రెస్ పార్టీ దృష్టి పెట్టింది. న్యాయ నిపుణులతో మంతనాలు చేస్తోంది. కొద్దిరోజుల్లో ఈ అంశం కూడా ఓ కొలిక్కి వచ్చే అవకాశముంది. జరుగుతున్న పరిణామాలు, ఫలితాలు చూస్తేంటే ఉత్తర తెలంగాణలో బీజేపీ క్రమంగా పాగా వేస్తుందనే చెప్పాలి.

## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు.

**హైదరాబాద్:** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ లేఖ రాశారు. తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్



భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

## ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరా

**హైదరాబాద్ :** నాగార్జున హీరోగా ఆ మధ్య వచ్చిన సూపర్ సినిమాలో బ్రహ్మానందం దగ్గర అబద్ధాలు కనిపెట్టే మిషన్ ఉంటుంది. అలీని ఓ కేసులో బ్రహ్మానందం ప్రశ్నలు అడుగుతుంటాడు. ఆ సమయంలో అలీ అబద్ధం చెప్పిన ప్రతిసారి మిషన్ అరుస్తుంది. ఇలాగే, మనం రోడ్లపై చెత్త వేసిన ప్రతిసారి మిషన్ అరిస్తే ఎలా ఉంటుంది? రోడ్లపై చెత్త వేయొద్దని జీహెచ్ఎంసీ ఎంతగా చెబుతున్నా చాలా మంది వినిపించుకోరు. బస్సుల్లో నుంచి వెళ్తూ కొందరు కిటికీల్లోనుంచే పేపర్లు పడేస్తారు. రోడ్డుపక్కన దుకాణంలో కొనుక్కుని తిని రోడ్డుపైనే అందుకు సంబంధించిన చెత్తను పడేస్తుంటారు. బైకుపై వెళ్తూ రోడ్డుపైనే చెత్తను పడేస్తూ వెళ్తుంటారు కొందరు. ఇంట్లోని చెత్తను మోసుకొచ్చి ఎక్కడపడితే అక్కడ పడేస్తుంటారు. ఇటువంటి వారందరినీ పసిగట్టి ఓ మిషన్ అరిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచన జీహెచ్ఎంసీ అధికారులకు కూడా వచ్చింది. అంతేకాదు, రోడ్డు మీద చెత్త వేస్తే కిస్సిక్ మంటూ ఫొటో కూడా తీస్తుంది ఈ మిషన్. దీన్ని హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఏర్పాటు చేశారు. అక్కడి ఓపెన్ గార్బేజీల వద్ద వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇది విజయవంతమైతే మరిన్ని ప్రాంతాల్లోనూ ఈ వాయిస్ అసిస్టెన్స్‌ను ఏర్పాట్లు చేయనున్నారు. బంజారా హిల్స్‌లో ఓపెన్ గార్బేజీల వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా ఎవరైనా చెత్త వేసేందుకు వస్తే ఫొటో తీస్తోంది. బంజారాహిల్స్ రోడ్ నెం. 12లోని ఎన్బీటీనగర్ లో ఓపెన్ గార్బేజీ పాయింట్ వద్ద ఏర్పాటు చేసిన వాయిస్ అసిస్టెన్స్ కెమెరా సెన్సార్.. ఎవరైనా చెత్త వేస్తే వారిని గుర్తిస్తోంది. అనంతరం వాయిస్ కంట్రోల్‌కు అది సందేశం పంపుతుంది. ఆ వెంటనే అక్కడ చెత్త వేయకూడదని తెలుగు, హిందీ, ఇంగ్లిష్ భాషల్లో మైకు అరుస్తుంది. ఈ ప్రయోగం ద్వారా బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేసేవారి సంఖ్య తగ్గుతుందని అధికారులు అంటున్నారు. ఇక్కడ చేస్తున్న ఈ ప్రయోగం విజయవంతమైతే జూబ్లీహిల్స్ సర్కిల్ 18లో కూడా వీటిని ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం పలు ప్రాంతాల్లో వాయిస్ అసిస్టెన్స్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. ఎవరైనా రోడ్లపై చెత్త వేస్తే వెంటనే స్థానిక ఎస్ఎఫ్ఎ, చెత్తను సేకరించే ఆటో రిక్షా కార్మికుడికి కూడా సందేశంతో పాటు వీడియో, ఫొటో వెళ్తాయని అంటున్నారు. చెత్త వేస్తున్న వారిని దీని ద్వారా గుర్తించి ఇటువంటి పనులు చేయకూడదని చెబుతారని అన్నారు. మరోవైపు, గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) డంపర్‌బిన్లలో చెత్త దాదాపు 75 శాతం నిండగానే అలర్ట్ చేసేలా ఆధునిక డంపర్‌బిన్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేస్తే విధించే పెనాల్టీలకు ఇకపై ఈ చలాన్‌లను జారీ చేయనుంది. అలాగే, యూపీఐ చెల్లింపుల ద్వారానే ఆ జరిమానాలకు స్వీకరించనుంది.

# సంపాదకీయం

## సవాళ్ల మధ్య సాగేనా అభివృద్ధి?

భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్ప ర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. నవ్యాంధ్రను అభివృద్ధి పథంలో నడిపేందుకు తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమి ప్రభుత్వం 2025- 26 ఆర్థిక సంవత్సరానికి ప్రతిపాదించిన రూ. 3,22,359 కోట్ల బడ్జెట్ భారీగా కనిపిస్తున్నా అమలుకు అవసరమైన వనరుల కొరత వెన్నాడుతోంది. సంక్షేమం, అభివృద్ధి మధ్య సమతుల్యత పాటిస్తూ ఎన్నికల హామీల అమలుకుప్రాధాన్యమిస్తామని రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాసనసభలో చెప్పినా రాష్ట్ర సొంత ఆదాయం అంతంత మాత్రంగానే ఉన్నందున, నిధుల సమీకరణకు చేసే ప్రయత్నాలు సఫలం కాకపోతే బాహుబలి బడ్జెట్ పూర్తిగా అమలు కావడం సందేహాస్పదమే. అప్పులు, వడ్డీలకే రూ. 60 వేల కోట్లు చెల్లించవలసి ఉంటుంది. కార్పొరేషన్ల రుణాలు అదనం. నరేంద్ర మోడీ నాయకత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్‌డిఎ) ప్రభుత్వంకూడా గత 11 ఏళ్ళ ఏలుబడిలో ఎడాపెడా రుణాలు దూసి తెచ్చి అప్పుల భారతాన్ని మిగిల్చింది. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం అదే బాటలో నడుస్తూ అప్పులపై ఆధారపడిన భారీ బడ్జెట్‌ను శాసనసభలో ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ ప్రతిపాదనలు అమలు చేయాలంటే లక్ష కోట్లకు పైగా రుణాలు తీసుకోక తప్పదని అంచనా. ఆర్థిక మంత్రి ఈ అంశాన్ని చెప్పకనే చెప్పారు. జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా ప్రభుత్వం ఐదేళ్ల పాలనలో దొరికిన చోటల్లా అప్పులు తెచ్చి సాగించిన విధ్వంసం నుండి రాష్ట్రాన్ని గట్టెక్కించడం, పునర్నిర్మాణం కూటమికి కత్తిమీద సామేనని భావిస్తున్నారు. స్వర్ణాంధ్ర -2047 దార్శనిక పత్రంలో పేర్కొన్న లక్ష్యాల సాధనకు కూటమి ప్రభుత్వ తొలి బడ్జెట్ పునాది వంటిదే. 95 కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు నిలిపివేయడం వల్ల రూ. 40 వేల కోట్లు కోల్పోవలసి వచ్చింది. కేంద్ర ప్రాయోజిత పథకాలకు దీటుగా నిధులు కేటాయించకపోవడం, కేంద్ర నిధులను మళ్లించడం వల్ల నవ్యాంధ్రకు రావలసిన లబ్ధి చేకూరలేదు. మూలధన చెల్లింపులు రూ. 24,430 కోట్లు కాగా, మూలధన వసూళ్లు రూ. 1,04,382 కోట్లు. కాగా రెవెన్యూ వసూళ్లు రూ. 2,17,976 కోట్లు, చెల్లింపులు రూ. 2,51,162 కోట్లు. ద్రవ్యలోటు రూ. 79,926 కోట్లు, రెవెన్యూ లోటు రూ. 33,185 కోట్లు. ఈ అంతరం ఆందోళన కలిగించేదే. ఇప్పటికే భారీ రుణభారంతో తల్లడిల్లుతున్న ఆంధ్రప్రదేశ్‌కు కొత్త అప్పులు తేవడం మరింత భారమే. అయినా రాజకీయ పార్టీలు ఎన్నికలలో గెలవడానికి పోటాపోటీగా అలవిగాని హామీలిచ్చి అధికారంలోకి వచ్చాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఆ హామీలను అమలు చేసి తీరవలసిందే. మార్కెట్ నుండి, ఆర్థిక సంస్థల నుండి భారీగా అప్పులు చేయక తప్పదు. ప్రతిపాదిత రూ. 40,635 కోట్ల మూలధన వ్యయం నిధుల కొరత దృష్ట్యా ఏ మేరకు సాధ్యమో వేచిచూడాల్సిందే. రాష్ట్రానికి కీలకమైన సేద్యపు రంగాన్ని రూ. 48,341 కోట్ల బడ్జెట్‌తో మెరుగుపరచాలని ప్రతిపాదించారు. జగన్ ప్రభుత్వం పట్టించుకోని బిందు, తుంపర సేద్యానికి కూటమి ప్రభుత్వం మళ్ళీ సబ్సిడీలను పునరుద్ధరించడం పూలు, పండ్ల తోటలు, ఇతర ఉద్యాన పంటల అధికోత్పత్తికి, పండ్ల ఎగుమతులకు తోడ్పడగలదు. ఇటీవల అనంతపురం నుండి ప్రత్యేక రైలులో విదేశాలకు ముంబై ద్వారా అరటిపండ్లు ఎగుమతి చేశారు. సరైన అరటి మొక్కలు రాష్ట్రంలోనే రైతులకు సరఫరా చేస్తే పండ్ల ఉత్పత్తిని పెంచి ఎగుమతుల ద్వారా విదేశీ మారకద్రవ్యం ఆర్జనకు తోడ్పడగలరు. కొన్ని హైదారాబాద్ కంపెనీలు వైరస్ సోకిన అరటి పిలకలను సరఫరా చేయడం వల్ల అరటి గెలలు కోతకు ముందే నేలకూలి రైతులు లక్షల్లో నష్టపోయారు. నకిలీ రోగగ్రస్థ మొక్కల కంపెనీలపై ఉద్యాన, వ్యవసాయ అధికారులు తగు నిఘా వుంచి అన్నదాతలను నష్టాల బారినుండి కాపాడాలి. బడ్జెట్‌లో బిసిల సంక్షేమానికి రూ. 33,260 కోట్లు, వైద్య ఆరోగ్యశాఖలకు రూ. 19,265 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 10,909 కోట్లు, రవాణా శాఖకు రూ. 8,785 కోట్లు, పురపాలక పట్టణాభివృద్ధి శాఖలకు రూ. 13,862 కోట్లు, ఇంధన శాఖకు రూ. 13,600 కోట్లు, పాఠశాల విద్యకు రూ. 31,806 కోట్లు కేటాయించారు. ఇదంతా అంకెల గారడీ అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పించాయి. సంపద సృష్టించి అభివృద్ధి ఫలాలను పేదలకు అందించి రాష్ట్ర స్థూలఉత్పత్తి (జిఎస్‌డిపి)ని 2047 నాటికి రూ. 2.4 లక్షల కోట్లకు పెంచాలనే బృహత్ లక్ష్యం అమలుకు ఎన్నో అవరోధాలున్నాయి. ఇందుకు కేంద్రం, వివిధ సంస్థలు, అంతర్జాతీయ సహాయ సహకారాలతో నవ్యాంధ్రలో సేద్యం, పరిశ్రమలు, ఐటి, ఫార్మా, సేవా, శాస్త్ర, విజ్ఞాన సాంకేతిక రంగాలను ఉత్తేజితం చేసి, పారిశ్రామికీకరణ ద్వారా ఉద్యోగ, ఉపాధి కల్పనను మెరుగు పరచాలి. భారత్‌కు స్వాతంత్ర్యం లభించి 2047 కు వందేళ్లు పూర్తయ్యే నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా మార్చాలంటే రాష్ట్రాలు, కేంద్రం పరస్పర అవగాహన సమన్వయంతో వ్యవహరిస్తేనే లక్ష్యాలను సాధించగలం. ఆంధ్రప్రదేశ్‌కు 972 కి.మీ విస్తారమైన సముద్ర తీరం ఉండటం ఓ వరం. మౌలిక సదుపాయాలను వృద్ధి చేస్తూ, భారత ప్రభుత్వ సాగరమాల పథకం కింద విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, రామాయంపేట, నిజాం పట్నం, కృష్ణపట్నం రేవులను ఇతోధికంగా అభివృద్ధి చేసి ఉత్పత్తి కేంద్రాలతో అనుసంధానించి గరిష్ఠ ప్రయోజనం పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి ప్రయత్నాలు చేయాలి. సోదర తెలుగు రాష్ట్రం తెలంగాణకు సముద్రతీరం లేనందున మచిలీపట్నం తదితర రేవులను తెలంగాణ సహకారంతో ఉభయ తారకంగా అభివృద్ధి చేయడానికి గల అవకాశాలను పరిశీలించాలి. భారత ప్రభుత్వం ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా కోసం జలజీవన్ మిషన్ అనే ఉదాత్త కార్యక్రమం ప్రారంభించింది. దేశానికి స్వాతం త్ర్యం వచ్చి 78 ఏళ్ళైనా ఇప్పటికీ రక్షిత మంచినీరు సరఫరా లేని గ్రామాలెన్నో ఉన్నాయి. ప్రస్తుతం ఎండలు మండుతున్నాయి. జలజీవన్‌కు బడ్జెట్‌లో రూ. 2800 కోట్లు కేటాయించి మారుమూల ప్రాంతాలకు సైతం నీరందించాలనే ఆర్థిక మంత్రి కేశవ్ ప్రయత్నం హర్షణీయం. రాష్ట్రానికి జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ. 6 వేల కోట్లు కేటాయించడం సరైందే. కేంద్ర ప్రభుత్వం పోలవరంను జాతీయ ప్రాజెక్టుగా గుర్తించినందున వచ్చే మూడేళ్ళలో పూర్తి చేసి గరిష్ఠ ప్రయోజనాన్ని ప్రజలకు అందించాలి. నిర్వాసితులకు సహాయ పునరావాసానికికేంద్రం నుండి గరిష్ఠంగా నిధులు రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం గట్టి కృషి చేయాలి. వెనుకబడిన కరవు ప్రాంతాలలో నీటి పారుదల ప్రాజెక్టుల పూర్తికి ప్రత్యేక శ్రద్ధ వహించాలి. ప్రతి ఇంటిలో బడికి వెళ్ళే ప్రతి బాలబాలికలకు తల్లికి వందనం పథకం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9,407 కోట్లు, ఆరుగాలం కష్టించి పని చేసే రైతన్నలకు అన్నదాతా సుఖీభవ పథకం క్రింద ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి కింద కేంద్రం ఇచ్చే రూ. 6 వేలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా రూ. 14 వేలు ఇవ్వడానికి బడ్జెట్‌లో రూ. 9407 కోట్లు కేటాయించడం ఆహ్వానించదగినదే. నేటి బాలలే రేపటి పౌరులు గనుక సంపూర్ణ అక్షరాస్యత సాధనకు తల్లికి వందనం ఎంతో మేలు చేస్తుంది. రాష్ట్రంలో ఇంజనీరింగ్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్‌లు, ఇతర సాంకేతిక సంస్థలను అంతర్జాతీయ ప్రమాణాలకు దీటుగా నవీకరించి, కృత్రిమ మేధ, ఇతర అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తే ప్రపంచంలో వారు ఎక్కడైనా రాణించి దేశ ప్రతిష్ట పెంచుతూ స్వయం ఉపాధి పొందగలరు. మన పల్లె సీమల్లో ప్రజల ఆదాయాలు పెరగాలంటే పాడి పశువులు, కోళ్లు, గొర్రెలు, చేపల పెంపకాన్ని ప్రోత్సహించి ఉపాధికి తోడ్పడాలి. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం, గ్రామీణ రోడ్ల నిర్మాణం వంటి కేంద్ర పథకాలను గరిష్టంగా ఉపయోగించుకోవాలి. కేంద్రం నుండి పంచాయతీరాజ్ నిధులను రాబట్టి గ్రామసీమల రూపురేఖలు మార్చదానికి ఉపముఖ్యమంత్రి కేంద్రంతో ఎప్పటికప్పుడు సంప్రదిస్తూ నిధులను రాబట్టాలి. రాష్ట్రంలో పర్యావరణ పరిరక్షణ, నదులు, కాలువలు, యేరుల ఆక్రమణలు తొలగించి వాటిని పరిశుభ్రంగా ఉంచే కార్యక్రమాలను ప్రజా భాగస్వామ్యంతో చేపట్టాలి. రాష్ట్రంలో జాతీయ రహదార్ల అభివృద్ధికి కేంద్రం సానుకూలంగానే ఉన్నందున వాటి సత్వర పూర్తికి, కొత్త రైలు మార్గాల ద్వారా వివిధ

# సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాత



రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు పిఠాపురం సంస్థానా న్ని పరిపాలించిన వారిలో చివరి వాడు. సాహిత్య చక్రవర్తి, కళా ప్రపూర్ణ, సాహిత్య పోషకులు, డాక్టర్ రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దర్ 1907–1948 పిఠాపురం సంస్థానా ధీదులుగా ప్రసిద్ధులు. ఆయన 1885, అక్టోబర్, 5 న మంగాయ మ్మ, రావు వేంకట మహీపతి గంగాధర రామారావు దంపతులకు జన్మించాడు. ఐదు సంవత్సరాల వయసు వచ్చే సమయానికి తండ్రి మరణించాడు. అప్పుడు గంగాధర రామారావు దత్తపుత్రుడు వారసు డు కాదని, రాజ్యాధికారం తనదే అని కోర్టుకు ఎక్కాడు. ఈ వ్యాజ్యం ఎక్కువ రోజులు నడిచి చివరకు విజయలక్ష్మి ఆయననే వరించింది. ఈ వ్యాజ్యం కోర్టులో ఉన్నంత కాలం, అనంతరం ఆయన మైనారి టీ తీరేవరకు ఈ సంస్థానం కోర్ట్ ఆఫ్ వార్డ్స్ అధీనంలో ఉంది. ఈ సమయంలో ఆయన మద్రాసు లోని న్యూయింగ్టన్ కళాశాలలో ఉండి విద్యాభ్యాసం చేశాడు. ఈ సమయంలోనే సంస్కృతం, తెలు గు, కన్నడం, తమిళం, ఆంగ్ల భాష లను నేర్చుకుని ఈ ఐదు భాషలలో ఉత్తమ గ్రంథాలను పఠించాడు. తెలుగు, ఇంగ్లీషు భాషలలో కవిత్వం చెప్పగలిగే నేర్పును సంపా దించాడు. తర్వాత నూజివీడు సంస్థానాధిపతియైన రాజా వెంకట రంగయ్యప్పారావు ప్రథమ పుత్రిక అయిన ఆండాళమ్మను 1906, ఏప్రిల్ 2 న వివాహం చేసు కున్నాడు. వంశాచారమును బట్టి ఆండాళమ్మ అత్తింటికి వచ్చిన వెంటనే చిన్నమాంబా దేవిగా తన పేరును మార్చుకున్నది. తర్వాత 1907, ఫిబ్రవరి 19 న పిఠాపురం సంస్థానపు సింహాసనాన్ని అధిష్టిం చాడు. 1948లో సంస్థానాలు, జమీందారీ వ్యవస్థ రద్దయ్యే వరకు ఇతడు పిఠాపురం మహారాజుగా వెలుగొందాడు. ఆయనకు చిన్న మాంబా దేవి ద్వారా మొదట 1910లో గంగాధర రామారావు అనే పుత్రుడు జన్మించాడు. తర్వాత వారికి సూర్యారావు అనే కుమారుడు, మంగయమ్మ, భావ యమ్మ, సీతాదేవి, కమలాదేవి అనే కుమార్తెలు కలిగారు. ఆయన కుమార్తె సీతాదేవి బరోడా సంస్థాన పు మహారాణి అయ్యింది. రాజా సూర్యారావు గారు 79 సంవత్స రాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు. ఆయన తన తండ్రిచేత స్థాపించ బడిన పిఠాపురం హైస్కూలు, కాకినాడ కాలేజీలను అమితమైన ధనం వెచ్చించి అభివృద్ధి చేసి దక్షిణ ఆంధ్ర రాష్ట్రంలో అటువంటి విద్యాసంస్థలు మరొకటి లేదని పించాడు. కాకినాడ కాలేజీని ఫస్ట్ గ్రేడ్‌గా ఉద్ధరించి ఎన్నో భవనాలను కట్టించాడు. ఆ కాలేజీలో చదివే స్త్రీలకు, పేద విద్యార్థులకు ఉచితం గా చదువు చెప్పాడు. అంతే కాకుండా పట్టభద్రులై విదేశాలకు వెళ్లి, ఉన్నతవిద్య పొందగోరే వారికి సంపూర్ణ ధనసహాయం చేశాడు. పిఠాపురం హైస్కూలులో హరిజన విద్యార్థినీ విద్యార్థుల కోసం వసతి గృహాన్ని నెలకొల్పి దానికయ్యే వ్యయాన్ని అంతా తానే భరించా డు. వారికి ప్రైవేటు టీచర్లను కూడా ఏర్పరిచి అనేకమందిని వృద్ధిలోనికి తీసుకు వచ్చాడు. రాజమండ్రి లోని వీరేశలింగోన్నత పాఠశాల ఆయన పోషణతోనే నడిచింది. రఘుపతి వేంకటరత్నం నాయుడు ప్రేరణతో కాకినాడలో బ్రహ్మసమాజ ప్రార్థనా మందిరాన్ని, అనాథ శరణాల యాన్ని ఏర్పాటు చేశాడు. రాణీ చిన్నమాంబాదేవి కోరికపై కాకినాడ లేడీస్ క్లబ్‌కు 40 ఎకరాల స్థలాన్ని ఇచ్చాడు. రాణీ ఆధ్వర్యంలో పిఠా పురంలో ఘోషా స్కూలును నడిపాడు. 1920 ప్రాంతములో విశ్వకవి రవీంద్రనాథ టాగూరు పిఠాపురం సందర్శించి నప్పుడు ఇతడు సుమారు లక్షరూపాయలు పారితోషికంగా ఇచ్చాడు. ప్రాచ్య, పాశ్చాత్య విద్యలను సమదృష్టితో గౌరవించి వాటి అభివృద్ధికై ఎంతో ధనాన్ని వెచ్చించాడు. ఆయన ఔదార్యము తోనే తెలుగు దేశము లోని ఆనాటి ప్రతి సాహిత్య సంస్థ అభివృద్ధిని చెందింది. ఆంధ్ర భాషాభివర్ధినీ సమాజము, విజ్ఞాన చంద్రికా మండలి, ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాలలకు విశేషమైన ధన సహాయం చేశాడు. జయంతి రామయ్య స్థాపించిన ఆంధ్ర సాహిత్య పరిషత్తును ప్రోత్సహించి సూర్యరాయాంధ్ర నిఘంటువు నిర్మాణానికి కారకుడైనాడు. అంతే కాకుండా ఎన్నో ప్రాచీన గ్రంథాలను పరిషత్తు ద్వారా లక్షల రూపాయలు వెచ్చించి ముద్రించారు. ఆయన సాహిత్య ప్రపంచానికి చేసిన సేవ అంతా ఒక ఎత్తు, సూర్యరాయాంధ్ర నిఘంటు నిర్మాణానికి, ప్రచురణకు పాటుపడటం ఒక ఎత్తు. 1911, మే 12 న జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సభలో జయంతి రామయ్య పంతులు నిఘంటు నిర్మాణానికి చేసిన ప్రతిపాదన విని, ఆ నిఘంటు నిర్మాణానికయ్యే మొత్తం వ్యయం భరించడానికి సంసిద్ధుడైనాడు. ఆ ప్రకటనకు సభలోని వారంతా ఆనంద పడ్డారు. జయంతి రామయ్య ఆధ్వర్యంలో ప్రారంభమైన నిఘంటువుకు "శ్రీ సూర్యరాయాంధ్ర నిఘంటువు" అని నామకరణం చేశారు. ఈ నిఘంటు నిర్మాణానికి కాశీభట్ట సుబ్బయ్య శాస్త్రి, తంజనగరము తేవప్పెరు మాళ్ళయ్య, పురాణపండ మల్లయ్య శాస్త్రి, పేరి పాపయ్య శాస్త్రి, శ్రీపాద లక్ష్మీపతిశాస్త్రి, కూచి నరసింహం, చర్ల నారాయణ శాస్త్రి, పిశుపాటి చిదంబర శాస్త్రి, వెంపరాల సూర్యనారాయణ శాస్త్రి, దర్భా సర్వేశ్వర శాస్త్రి, పిశుపాటి విశ్వేశ్వర శాస్త్రి, ప్రయాగ వేంకటరామ శాస్త్రి, అమలాపురపు విశ్వేశ్వర శాస్త్రి, బులుసు వేంకటే శ్వర్లు, చిలుకూరి వీరభద్ర శాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణ శాస్త్రి, మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి, చెఱుకుపల్లి అప్పారాయ శాస్త్రి, ఇంద్రగంటి సూర్య నారాయణ శాస్త్రి, చిలుకూరి విశ్వనాథ శాస్త్రి, ఆకుండి వేంకట శాస్త్రి, ఓలేటి సూర్యనారాయణ శాస్త్రి, పాలెపు వెంకటరత్నం, సామవేదం శ్రీరామమూర్తి శాస్త్రి, పన్నాల వేంకటాద్రిభట్ట శర్మ, దివాకర్ల వేంకటావధాని మొదలైన పండితులు పాటుపడ్డారు. పిఠాపుర సంస్థాన చరిత్రలో రావు వేంకటకుమార మహీపతి సూర్యారావు కాలం స్వర్ణయుగంగా చెప్పుకోవచ్చు. ఆయన సంస్థానం లో ఆస్థాన పండితులుగా శ్రీపాద లక్ష్మీనరసింహ శాస్త్రి (తర్కశాస్త్రం), తాతా సుబ్బరాయ శాస్త్రి (వ్యాకరణం), చిలుకూరి నారాయణ శాస్త్రి, వేదుల సూర్యనారాయణ శాస్త్రి, గుదిమెళ్ల వేంకట రంగాచార్యులు (విశిష్టాద్వైతము), వడలి లక్ష్మీనారాయణ శాస్త్రి (వేదం), దెందుకూరి నరసింహ శాస్త్రి (వేదాంతం), తుమురాడ సంగమేశ్వర శాస్త్రి (సంగీతం) మొదలైన దిగ్దంతులు ఉండేవారు. ఈ పండితుల సహకారంతో ఆయన ప్రతి యేటా పీఠికాపుర సంస్థాన విద్వత్పరీక్షల పేరుతో విజయ దశమి నవరాత్రి ఉత్సవాల సందర్భంలో శాస్త్ర పరీక్షలు నిర్వ హించి, ఉత్తీర్ణులైన వారిని కానుకల తో సత్కరించేవాడు. ప్రబంధ రచనలో కూడా పోటీలు నిర్వహించే వాడు. ఆనాటి సుప్రసిద్ధ పండితులు ఎందరో ఈ పరీక్షలలో బహూకృతులైనవారే. పానుగంటి లక్ష్మీనరసింహారావు, వేంకట రామకృష్ణ కవులు ఆయన ఆస్థాన కవులుగా ఉన్నారు. వీరు కాక చిలకమర్తి లక్ష్మీనరసింహం, కందుకూరి వీరేశలింగం, టేకుమళ్ళ అచ్యుత రావు, దేవగుప్తాపు భరద్వాజము, పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రి, వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రి, శొంఠి భద్రాద్రి రామ శాస్త్రి, వేంకట పార్వతీశ కవులు, దాసరి లక్ష్మణకవి, వేదుల రామచంద్రకీర్తి, శ్రీరాం వీరబ్రహ్మకవి, మధునా పంతుల సత్యనారాయణ శాస్త్రి, కూచి నరసింహము, నడకు దుటి వీరరాజు మొదలైన ఎందరో కవులు ఆయన చేత సన్మాన సత్కారాలనుఅందు కున్నారు. 1929, జనవరి 29 న మద్రాసు గవర్నరు వెల్లింగ్‌టన్ ప్రభువు ఆయనకు మహారాజా అనే బిరుదును ఇచ్చి గౌరవించాడు. 1938, అక్టోబరు 1 వ తేదీన ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు గౌరవ డి.లిట్. పట్టాను ప్రదానం చేశారు. 1953లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు కళాప్రపూర్ణ బిరుదుతో సత్కరించారు. రాజా సూర్యారావు గారు 79 సంవత్సరాలు జీవించి 1964, మార్చి 6 వ తేదీన మరణించాడు.

# హిందీ భాష వ్యాప్తికి మోటూరి ఎనలేని సేవలు



మోటూరి సత్యనారాయణ హిందీ భాష ప్రచారానికి ఎనలేని సేవలు అందించిన విద్యావేత్త. భారత రాజ్యాంగాన్ని రూపొందించిన భారత రాజ్యాంగ సభలో సభ్యులు. 1966 వరకు రాజ్యసభ (భారత ప్రభుత్వ ఎగువ సభ) లో నామినే టెడ్ సభ్యులు. భారత రాజ్యాంగం లో హిందీని అధికారిక భాషగా మార్చడంలో ఆయన ముఖ్యపాత్ర పోషించారు. రాజ భాష కమిషన్ సభ్యులుగా, స్వాతంత్ర్య సమర యోధులుగా, రాజ్యసభ సభ్యులు గా, హిందీ వికాస సమితి స్థాపకులు గా, హిందీ ప్రచార సభ ప్రధాన కార్యదర్శిగా, బహుభాషా వేత్తగా బహుముఖ సేవలు అందించిన ప్రతిభా శాలి. భారత ప్రభుత్వ పద్మశ్రీ, పద్మ భూషణ్ పురస్కార గ్రహీత. మోటూరి సత్యనారాయణ (ఫిబ్రవరి 2, 1902 – మార్చి 6, 1995) 1902, ఫిబ్రవరి 2 వ తేదీన కృష్ణా జిల్లా దొండపాడు గ్రామంలో పెద పిచ్చయ్య, రత్తమ్మ దంపతు లకు జన్మించారు. ప్రాథమిక విద్య అనంతరం తెలుగు, సంస్కృతం అభ్యసించారు. ఆంధ్ర జాతీయ కళాశాలలో ఉన్నతులైన గురువుల వద్ద శిక్షణ పొంది హిందీ బాగా అభ్యసించారు. తర్వాత ఇంగ్లీషు, తమిళం, కన్నడం, మలయాళం, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ మొద లైన భాషలు కూడా నేర్చుకున్నారు. ఆయనకు రాజకీయ, సాహిత్య, సాంస్కృతిక, ఐతిహాసిక, వైజ్ఞానిక, సాంకేతిక విషయాలలో లోతుగా ప్రవేశం ఉండేది. అయన హిందీ ప్రచారంతో జీవితాన్ని ప్రారంభించి క్రమంగా సంఘటకులుగా, కార్య దర్శిగా, చివరకు 1938లో హిందీ ప్రచార సభకు ప్రధాన కార్యదర్శి అయి 1961 వరకు కొనసాగారు. ఆ సంస్థ ప్రథమ ప్రధాన కార్యదర్శి పండిత హరి హర శర్మకు కుడి భుజంగా ఉండి సహకరించారు. అయన దూరదృష్టి, అవగాహన వల్లనే ఈ సభ హిందీ సాహిత్య సమ్మేళనం, ప్రయాగవారి బంధనం నుండి విముక్తి పొంది 1927లో స్వతంత్ర సంస్థగా ఆవిర్భవించింది. మోటూరి ప్రధాన కార్యదర్శిగా ఉన్నంతకాలం దక్షిణ భారత హిందీ ప్రచార సభ చరిత్రలో సువర్ణా క్షరాలతో లిఖింప దగినది. 1936లో ప్రచారసభకు 4 రాష్ట్రాలలో, 4 ప్రాంతీయ శాఖల నిర్మాణం అయన దూరదృష్టిని నిరూపిస్తుంది. మోటూరి సత్య నారాయణ... మహాత్మాగాంధీ, రాజేంద్ర ప్రసాద్ లకు అత్యంత విశ్వాస పాత్రులు. 1946లో జరిగిన సభ రజతోత్స వానికి బాపూజీ 12 రోజులు ఉండి సమావేశాలు జరిపించారు. ప్రతి దినం గాంధీ ప్రార్థనా సమావేశాలలో వేలాది మంది పాల్గొనేవారు. మద్రాసు కార్పొరేషన్ నుండి త్యాగరాయ నగరంలో సుమారు ఐదున్నర ఎకరాల భూమిని సంపాదించి అప్పటి అవసరాల కనుగుణంగా భవనాలను నిర్మిం చారు. ముద్రణాలయం, పుస్తక ప్రచురణ, పరీక్షలు నిర్వహించడం ద్వారా ఆదాయం సమకూర్చారు. హిందీ ప్రచారాన్ని పెంపొందించ డానికి ప్రతి రాష్ట్రంలోను, కొన్ని జిల్లాలలోను, మండలాల వారీగా సంరక్షకులను ఏర్పాటుచేసి నూతన ప్రణాళికల ద్వారా దక్షిణ భారత మంతా మారుమూలల వరకు హిందీని వ్యాపింప జేశారు. మోటూరి నేతృత్వ కృషి ప్రజలలో హిందీ పట్ల ప్రేమ, గౌరవం పెంచింది. 1942 లో క్విట్ ఇండియా ఉద్యమం లో జైలు శిక్ష అనుభ వించారు. స్వాతంత్ర్య సమర యోధులుగా తామ్రపత్ర గ్రహీతలయ్యా రు. రాజకీయ రంగంలో కూడా విలువైన సేవలు అందించారు. భారత రాజ్యాంగ చట్టంలో 17వ భాగం రాజభాష అధ్యాయ నిర్మాణంలోను, దాని డ్రాఫ్టింగ్, రాజ్యాంగ సభలో నెగ్గించడంలో అయన కృషి, సహకారం ఎంతో ఉన్నాయి. రాష్ట్ర పతి ద్వారా 1954 నుండి 1966 వరకు వరుసగా రెండుసార్లు రాజ్య సభ సభ్యుడిగా నామినేట్ చేయ బడ్డారు. 1956లో రాజభాషా కమి షన్ కు సభ్యులుగా పని చేశారు. తెలుగు భాషా సమితి స్థాపక కార్యదర్శిగా "తెలుగు విజ్ఞాన సర్వస్వం" 16 భాగాలలో ప్రచురిం చారు. అదే విధంగా హిందీ వికాస సమితిని కూడా స్థాపించి హిందీలో "విశ్వవిజ్ఞాన సంహిత" పేరుతో హిందీ విజ్ఞాస సర్వస్వాలను ప్రచురింప చేశారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం ఆయనను కళాప్రపూర్ణతో గౌరవిస్తే, కొన్ని విశ్వ విద్యాలయాలు గౌరవ డాక్టరేట్ తో సన్మానించాయి. భారత ప్రభుత్వం ఆయనకు పద్మశ్రీ (1958), పద్మభూషణ్ (1962) పురస్కారాల్ని ఇచ్చి గౌరవించింది. అయన సేవలను పురస్కరించు కుని హైదరాబాదులో రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ అధ్యక్షతన 1957లో పెద్ద ఎత్తున అభినందన సభ జరిపి అభినందన గ్రంథం సమర్పించారు. ఆయన 1995 సంవత్సరం మార్చి 6 వ తేదీన పరమపదించారు.

# గుర్తింపులేని హీరోలు

హృదయంలో ఊటగా ఎగిసిపడిన ఆనంద తరంగాలు చిరునవ్వు రూపంలో బయట పడతాయి. మనకు నచ్చిన వారితో మనసారా నవ్వడం ఓ అద్భుత అవకాశం. పకపక నవ్వితే నోటి దుర్వాసన వస్తుందేమో అంటూ వెనక్కి తగ్గడం సహజంగానే జరుగుతుంది. నోటి దుర్వాసన, పంటి అపరిశుభ్రతల మూలంగా పౌరసమాజంలో ముందుకుపోలేక, వెనక్కి తగ్గలేక సందిగ్ధంలో మునిగిపోతుంటాం. నోటి పరిశుభ్రత, దంతాల ఆరోగ్య పరిరక్షణలకు మనం తగు జాగ్రత్తలు తీసుకోవడం, దంత లేదా నోటి అనారోగ్యం కలిగితేనే డెంటిస్టును లేదా దంత వైద్యున్ని సంప్రదిస్తాం. వైద్య వృత్తిలో తగు ప్రాధాన్యం లేని దంత వైద్యుల సేవలను సమాజం తగు రీతిలో గుర్తించలేదు. అలాంటి దంత వైద్యులు అజ్ఞాత హీరోల వలె సమాజంలో "అన్‌సంగ్ హీరోల" వలె విలువైన సేవలను అందిస్తున్నారు. నోరు, దంతాలు, చిగుర్ల ఆరోగ్య పరిరక్షణలో అవిశ్రాంత సేవలను అందిస్తున్న డెంటిస్టుల అమూల్య సేవలను గుర్తించిన పౌర సమాజం ప్రతి ఏట 06 మార్చిన "జాతీయ దంత వైద్యుల దినోత్సవం" లేదా "నేషనల్ డెంటిస్ట్ డే"ను పాటించడం 2013 నుంచి ఆనవాయితీగా మారింది. దంతాలు, చిగుర్లు, నోటి పరిశు భ్రత కొరవడితే పలు రకాలైన అనారోగ్యాలు కలగడం, పంటి నొప్పులు బాధ పెట్టడం జరిగినపుడు దంత ఆరోగ్య పరిరక్షణ, నోటి పరిశుభ్రత, చిగుర్ల ఆరోగ్యం లాంటి అంశాలను సామాన్య ప్రజలకు అవగాహన కల్పించడం, తొలి దశలోనే రోగనిర్ధారణ చేయడం, చికిత్సలు, ముందు జాగిరత్తలు లాంటి అతి విలువైన సేవలను డెంటిస్టులు కల్పిస్తున్నారు. నోటి, దంత ఆరోగ్య పరిరక్షణ పట్ల అవగాహన, వ్యాధుల నివారణ, దంత అనారోగ్యాల చికిత్సలు, కాస్మటిక్ డెంటిస్టరీ, సంపూర్ణ ఆరోగ్య సిద్ధి లాంటి లక్ష్యాలను ఛేదించడంలో దంత వైద్యులు అంకితభావంతో అమూల్య సేవలను అందిస్తున్నారు. నిత్యం రెండు సార్లు ఉదయం/ రాత్రి నిద్రకు ముందు దంతాలను సాఫ్ట్ బ్రష్‌తో శుభ్రం చేసుకోవడం, ఆహార ఆహారానికి మధ్య ఏ రకమైన ఆహారం తీసుకోకపోవడం, దంతాల్లో ఆహారం చిక్కుకోకుండా జాగ్రత్త పడడం లేదా చిక్కుకున్న వాటిని శుభ్రం చేసుకోవడం నాలుకను శుభ్రం చేయడం, తిన్న తర్వాత నోటిని జాగ్రత్తగా శుభ్రం చేసుకోవడం లేదా నీటితో పుక్కిలించి ఉంచేయడం, ప్రతి 3 లేదా 4 మాసాలకు ఒకసారి టూత్ బ్రష్‌ను మార్చి వేయడం, ఓరల్ సెక్స్‌లో తగు రక్షణ తీసుకోవడం, ఆడుతున్న సమయాల్లో మౌత్ గార్డ్‌లను వాడడం, గర్భవతులు తప్పనిసరిగా ప్రసవానికి ముందు దంత వైద్యుల సలహాలు తీసుకోవడం, ఏడాదికి రెండు పర్యాయాలు దంత వైద్యులను సంప్రదించడం, పోషకాహారం తీసుకోవడం, ఉచిత దంత వైద్య శిబిరాలను నిర్వహించడం, కృతజ్ఞతాపూర్వకంగా కానుకలు అందజేయడం, డెంటిస్టు వద్దకు వెళ్లడానికి ప్రణాళికలు వేసుకోవడం, విద్యాలయాల్లో అవగాహనలు కల్పించడం లాంటి కార్యక్రమాలను జాతీయ దంత వైద్యుల దినం వేదికగా చేయవచ్చు. ప్రతి ఏట 09 ఫిబ్రవరిన అంతర్జాతీయ దంత వైద్యుల దినం కూడా పాటించుట జరుగుతోంది. నేటి డిజిటల్ యుగంలో దంత వైద్యం నవ్య టెక్నాలజీలను ఆకళింపు చేసుకొని చికిత్సా పద్ధతుల్లో విప్లవాత్మక మార్పులకు లోనవుతున్నది.

## మహిళలు రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మహిళలు ఆర్థిక రాజకీయ సామాజిక సాధనలో ముందు ఉండాలి అని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు జి జ్యోతి అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బి వనజా రాణి అన్నారు. ఈ మేరకు రొంపి కుంట గ్రామంలో అంగన్వాడి టీచర్ గుమ్మడి శారద ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ముందస్తు క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జ్యోతి మరియు వనజారాణిలు ముఖ్యఅతిథిగా హాజరై బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు. ప్రతి సంవత్సరం ఒకటే రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 8న జరుపుకోవడం జరుగుతుంది. అలాగే ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవం గా పిలిచేవారు అని పేర్కొన్నారు. ప్రాంతాల్లో ఈ ఆచరణ మహిళలకు గౌరవం గుర్తింపునిస్తుందని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ సామాజిక హక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుకోవడం జరుగుతుంది. అలాగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజు రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సెలవు దినంగా ప్రకటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, రజియా, రాజమణి, సంధ్య, సుల్తానా, సృజన, అనిత, రమ, శారద తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పురస్కారాలు 2025 పోస్టర్ ఆవిష్కరణ.



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్ పూర్ మండల కేంద్రంలో ఉగాది పురస్కారాలు 2025 పోస్టర్ ను ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ పులిపాక దేవ ఆధ్వర్యంలో బుధవారం ఆవిష్కరించారు. గోదావరిఖనిలోని మార్కండేయ కాలనీ రాజ్యలక్ష్మి గార్డెన్స్ లో ఈనెల 23న బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించే ఉగాది పురస్కారాలు అవార్డులు ప్రధానం చేయడం జరుగుతుంది. దీనికి గాను వైద్య విద్య సామాజిక వివిధ కళా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఈ అవార్డులు ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయడం జరుగుతుంది. ఆసక్తి కలవారు ఈనెల 15వ తేదీలోగా తమ ఎంట్రీలను పులిపాక దేవా డ్యాన్స్ మాస్టర్ 9177709 591 మరియు 8374709591. నంబరు కు సంప్రదించాలని కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణలో బిట్ బిట్ డాన్స్ అకాడమీ గౌరవ అధ్యక్షులు దాసరి రామస్వామి, సలహాదారు సీనియర్ జర్నలిస్టు జబ్బార్ ఖాన్, మెజీషియన్ కళాకారుడు శశి, తోపాటు గుర్రం లక్ష్మీ మల్లు, బొమ్మగాని అనిల్ గౌడ్ , సుతారి రాజేందర్, బొంపల్లి రాజయ్య, సాన సురేష్ కురుమ, దాసరి శంకర్, తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**అగ్నిధార న్యూస్ మంథని :** ఇంటర్ మొదటి సంవత్సరం వార్షిక పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలో కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా కేంద్రాలను మంథని సీ ఐ రాజు.,ఎస్ ఐ రమేష్ పరిశీలించారు.

## జహీరాబాద్ నియోజకవర్గములోని డోరే కులానికి జరుగుతున్న అన్యాయాల



**అగ్నిధార న్యూస్(సంగారెడ్డి జిల్లా):** జహీరాబాద్ నియోజకవర్గములోని డోరే కులానికి జరుగుతున్న అన్యాయాల గురించి తెలంగాణ రాష్ట్ర నాయకులు మాజీ హోమ్ శాఖ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ గవర్నర్, మాజీ మహారాష్ట్ర ముఖ్యమంత్రి సుశీల్ కుమార్ షిండే ను కలసి ఎస్సి బీ నుండి ఎస్సి సి మార్చాబడింది తమ కులానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది అని మా కులానికి యధావిధిగా ఎస్సి బీ కొనసాంగించాలని డోరే కుల పెద్దలు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ము లో మా డోరే కులం కేవలం 2 వేల జనాభా నే కులగణన లో చూపడం జరిగింది .కానీ తెలంగాణలో మొత్తం జనాభా సుమారు ఆరు వేల పైచిలుకు ఉంటుంది.డోరే రాష్టఅధ్యక్షులు దత్తు, మరియు వివిధ జిల్లాల అధ్యక్షులు పాల్గొన్నారు. జాహిరాబాద్ తాలూకా నుండి పవనకుమార్ డి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మేను ప్రకారం విద్యార్థులకు బోజనాలు అందించాలి

-బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ కల్వకుర్తి పట్టణంలోని యూటీఎఫ్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు అనంతరం గురుకులాల హాస్టల్లో సందర్శిస్తూ ఆయన మాట్లాడుతూ, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో అయిపోయింది అని విద్యార్థులకు వసతి గృహాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు గదులలో విద్యను అభ్యసిస్తూ నేలపైనే కూర్చుని ఎనిమిది గంటలసేపు వాళ్ళు చాలా ఇబ్బందులకు గురవు తున్నారు విద్యార్థులు నిరుపేదలు కాబట్టి వారిపై నిర్లక్షం చేస్తున్నారు అని,నాయకులు పార్టీలు మారుతున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి , విద్యార్థుల జీవితాలు మారట్లేదు. 30 సంవత్సరాల క్రితం కూడా ఇలాంటి పరిస్థితి లేదు కాబట్టి ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం బీసీ హాస్టల్ గురుకులాలు విద్యార్థుల సమస్యలు పట్టించుకోని కచ్చితంగా వారిని భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని నేను సవినయంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో, బిజెపి ఓబీసీ సెల్ స్పోక్స్ పర్సన్ ఎనుగంటి రాజనేత, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ భాస్కర్ ,ప్రజాపతి మరియు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్రనాయకులు మరియు కుల సంఘాల నాయకులు పాల్గొనడం జరిగింది.



# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి సబ్ ఇన్స్పెక్టర్ మాధవ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని గిరిజన బాలికల కళాశాల వసతి గృహంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ మాధవరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఓటిపికాని, బ్యాంక్ ఖాతా నంబర్లు కానీ, ఆధార్ నంబర్ కానీ, పోలీసు వాళ్ళ డిపి తో వచ్చిన కాల్స్ కు కానీ ఎట్టి పరిస్థితుల్లో స్పందించకూడదని వివరించారు. విద్యార్థులు రోడ్లపై వచ్చేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, మొబైల్ ఫోన్లు వాడటం వలన కంటి దృష్టి లోపిస్తుందని, జ్ఞాపక శక్తి తగ్గుతుందని, నిద్ర పట్టకపోవడం వంటి జరుగుతాయని తెలిపారు. అందువల్ల విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడటం తగ్గించాలన్నారు. అదేవిధంగా సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఒకవేళ ఇలాంటి ఏవైనా మీ మొబైల్ ఫోన్ కు వచ్చినచో వెంటనే స్పందించి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత



ఉప్పల చారి ట్రాబుల్ ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** వెల్దండ మండలం తుమ్మినోని పల్లి గ్రామానికి చెందిన కడవంచి సాయమ్మ అనారోగ్యంతో బాధపడకు మరణించడం జరిగింది విషయం గ్రామ బి ఆర్ ఎస్ నాయకుడు గండికోట రాజు ద్వారా తెలుసుకున్న మిషన్ భగీరథ రాష్ట్ర మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతురాలికుటుంబానికి సానుభూతి తెలుపుతూ 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు గండికోట రాజు 2,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మొత్తం కలిపి 5,000 అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీసీల ఐక్యతతోనే రాజ్యాధికారం సాధ్యం



రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి మణికంఠ

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** బీసీలంతా ఐక్యంగా ఉంటేనే రాజ్యాధికారం సాధ్యమవుతుందని అప్పుడే వెనకబడిన వర్గాల వారందరికీ సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మణికంఠ అన్నారు.కల్వకుర్తి మండలంలోని యు టీ ఎఫ్ భవనంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సింహ భాగం ఉన్న బీసీలకు అందాల్సిన అభివృద్ధి ఫలాలు అందకుండా చేయాలని అనుకుంటే బిసి ప్రజాగ్రహం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో , బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ , కల్వకుర్తి బీసీ సాధన సమితి అధ్యక్షుడు రాజేందర్ ,చైర్మన్ జగన్, ఓ యు జేఏసీ నాయకులు రాజు నేత, కల్వకుర్తి బీసీ నాయకులు నాగేష్, గాజుల రాము, రిటైర్డ్ హెడ్ మాస్టర్ బాల్ శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ ఎల్ బి సి బాధితులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మణికంఠ



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి పట్టణంలోని యుటిఎఫ్ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ మాట్లాడుతూ,గత 10 రోజులుగా ఎస్ ఎల్ బి సి టన్నెల్ లో చిక్కుకున్న కార్మికులను కాపాడడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయింది అన్నారు ఇద్దరు మంత్రులతో సహా ఎమ్మెల్యేలు అక్కడ ఉండి కూడా పర్యవేక్షణలో విఫలం కావడం బాధాకరం అని, అలాగే సర్పంచుల పదవి కాలం అయి పోయి, రెండు సంవత్సరాలు అయి కొస్తున్న ఎన్నికలు పెట్టకుండా గ్రామాలలో స్పెషల్ ఆఫీసర్ అని అధికారులతో పరిపాలన చేయించడం, గతంలో బ్రిటిష్ పాలన లాగా ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంది అని, వెంటనే బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించి స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించాలి లేదంటే బీసీ సంఘం ద్వారా పెద్ద ఎత్తున ఉద్యమం ఉధృతం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠ అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి సంఘం ఉపాధ్యక్షులు పెద్దయ్య యాదవ్ కల్వకుర్తి తాలూకా బీసీ సాధన కమిటీ అధ్యక్షుడు మేకల రాజేందర్, ఓయూ జేఏసీ నేత రాజు, విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ భాస్కర్, జగన్ రాము రిటైర్డ్ హెడ్మాస్టర్ బాల్ శంకరయ్య, ఇతర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## పోయినా ప్లాట్ పేపర్లు తిరిగి ఇవ్వగలరు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండల విజేత భర్త ప్రకాష్ హైదరాబాదులో నివాసం ఉంటున్నరూ వెల్దండ శివారులోని సర్వే నెంబర్ 1788/2016 లో రిజిస్ట్రేషన్ అయిన ఫ్లాట్ రిజిస్ట్రేషన్ పత్రాలు తేదీ 22/02,2025, రోజు వెల్లడం మండల కేంద్రంలో పోవడం జరిగింది కావున ఎవరికైనా వారి రిజిస్ట్రేషన్ పేపర్లు దొరికినతో 6281601421నెంబర్ కి ఫోన్ చేసి ఇవ్వగలరని కోరుచున్నాము.

## ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు అల్ ది బెస్ట్

-టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రెడ్డి రాఘవేందర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి నియోజకవర్గంలో ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే తెలంగాణ ముఖ్యంగా కల్వకుర్తి నియోజకవర్గవిద్యార్థిని, విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రెడ్డి రాఘవేందర్ రెడ్డి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థిని. విద్యార్థులు. ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను.అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి. వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ అధ్యాపకులకు మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు.మంచి ఫలితాలతో నియోజకవర్గానికి అలాగే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.

## ఇంటర్ మొదటి,రెండవ సంవత్సరం విద్యార్థులకు శుభాశీస్సులు

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే తెలంగాణ ముఖ్యంగా కల్వకుర్తి మరియు తలకొండపల్లి మండల విద్యార్థిని, విద్యార్థులకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూ రి ప్రభాకర్ రెడ్డి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు. ఈ సందర్భంగా డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇంటర్ మొదటి రెండవ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్థిని. విద్యార్థులు. ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను. అని మీ మంచి భవిష్యత్తుకి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి. వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు. అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ అధ్యాపకులకు మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకరావాలన్నారు.మంచి ఫలితాలతో తలకొండపల్లి మండలంలో అలాగే జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## ఘనంగా దుర్గామాత ఆలయ వార్షికోత్సవాలు

- హాజరైన సింగరేణి డైరెక్టర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** గోదావరిఖని 18మెగా వాట్స్ పవర్ హౌజ్,సివిల్ డిపార్ట్ మెంట్ వద్ద గల దుర్గామాత ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయంలో దుర్గాదేవి ఉత్సవ విగ్రహ చర ప్రతిష్టపన,అర్చనలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.సింగరేణి డైరెక్టర్ (ఈఅండ్ఎం) డి.సత్యనారాయణ రావు, అర్జీ1జియం డి.లలిత్ కుమార్ హాజరై అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పుజలు చేశారు.అమ్మ వారి కృప కటాక్షాలు అందరిపైఉండాలని,ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని, కంపెని నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించాలని దుర్గామాత ను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు,కిరణ్ బాబు,శివ నారయణ,జితేందర్ సింగ్,కిరణ్ రాజ్ కుమార్,వర ప్రసాద్,వీరా రెడ్డి ఆలయ కమిటి సభ్యులు,రీజియనల్ అనలిటికల్ ల్యాబోరేటరి,ఎక్స్ ప్లోరేషన్,సివిల్ డిపార్ట్ మెంట్ల ఉద్యోగులు పాల్గొన్నారు.

## కడ్తాల్ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాడి రైతుల

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కడ్తాల్ మండలంలో పాడి రైతులు రోడ్డు ఎక్కారు. కడ్తాల్ మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం పాడి రైతులకు పెండింగ్ లో ఉన్న పాల బిల్లులను చెల్లించాలని చలో ప్రజాభవన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కడ్తాల్ మాజీ జెడ్పిటిసి, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు జర్పుల దశరథ్ నాయక్ స్థానిక నాయకులతో కలిసి పాడి పశువులతో మహా పాదయాత్ర చేసుకుంటూ ప్రజా భవన్ కు బయలుదేరారు. పాదయాత్ర చేసుకుంటూ ప్రజాభవన్ కి బయలుదేరిన నాయకులతో పాటు పలు ప్రజాప్రతినిధులను కడ్తాల్ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ పాడి రైతుల పాలిట శాపంగా మారిందని మండిపడ్డారు. నెలలు గడుస్తున్న పాడి రైతుల పెండింగ్ బిల్లులు చెల్లించక రేవంత్ సర్కార్ కాలయాపన చేస్తుందని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే అరెస్టుల పర్వాన్ని కొనసాగిస్తుందని మండిపడ్డారు. పరితగతన పెండింగ్లో ఉన్న పాల బిల్లును చెల్లించకపోతే అసెంబ్లీతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసింహారెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ ఎంపీటీసీలు గోపాల్ ప్రియ రమేష్ రంగయ్య రైతు కోఆర్డినేటర్ వీరయ్య రైతు సమితి జిల్లా సభ్యులు శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచులు హరిచంద్ నాయక్ తులసి రామ్ కృష్ణయ్య పాడి రైతులు రాములు యాదవ్ రాజు పకీర



నాయకులు నరసింహ రామచంద్రయ్య రమేష్ పాండు సిహెచ్ మహేష్ మల్లేష్ పవన్ హెచ్ ఆర్ మహేష్ అంజి శ్రీశైలం బాబా హం జద్ రమేష్ సరియా రవి శ్రీను కుమార్ శ్రీకాంత్ చందర్ మల్లేష్ రవి రమేష్ నాగార్జున సాయికుమార్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ మహిళ 2025 పోస్టర్ ఆవిష్కరణ..

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** గోదావరిఖని బిజేపి పార్టీ కార్యాలయంలో రామగుండం స్టార్ మహిళ 2025 పోస్టర్ని రామగుండం బిజేపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కందుల సంధ్యారాణి మాట్లాడుతూ....నిరతంతరం కుటుంబం కోసం శ్రమించే మహిళలకు కాసేపు ఆటవిడుపు కోసం రామగుండం ప్రాంతంలో, ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.. ఈనెల 8 వ తేదీన బృందావన్ గార్డెన్స్ లో నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటుగా ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన ఫైనల్ విన్నర్స్ కి బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు. ప్రథమ బహుమతి గా 10,000 రూపాయలు ,ద్వితీయ బహుమతి కి 5000 రూపాయలు ,తృతీయ బహుమతి కి 3000రూపాయలు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుంది అన్నారు.. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఆహ్వానితులేనని తెలిపారు.. ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలకు మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుంది అని,సాంప్రదాయ కట్టు బొట్టుతో మహిళలు కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని కోరారు... రిజిస్ట్రేషన్ చేసుకోవలసిన నంబర్లు:- 1) 7396009291 2) 9963097871 3) 9502436368 వేదిక: బృందావన్ గార్డెన్, దుర్గానగర్, గోదావరిఖని. తేది: మార్చి 08.03.2025, సమయం : ఉ? 10.00 గం?ల నుండి కార్యక్రమం ప్రారంభం.. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జక్కుల పద్మ,ఊరగొండ అపర్ణ,జక్కన రాజ్యలక్ష్మి,సంపూర్ణ,సునీత ,స్రవంతి,శ్వేత తదితరులు పాల్గొన్నారు...

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని, 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీ.ఓ.లు విడుదల చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్జి -1 లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సెక్షన్లు, ఆర్.ఎఫ్.సి.ఎల్.,భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల్లో సంతకాలు సేకరణ చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆరెస్ ప్రభుత్వం కనీస వేతనాల జీ.ఓ.లు సవరించకుండా కార్మికులకు తీవ్ర నష్టం చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కాంట్రాక్టు కార్మికులకు నెల రోజుల్లో కనీస వేతనాలు పెంచుతామని, హైపవర్ వేతనాలు ఇప్పిస్తామని ఉప ముఖ్యమంత్రి వంద రోజుల్లో వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయింది అయినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదు,వేతనాలు పెరగలేదని అన్నారు.కనీస వేతనాల జీ.ఓ. సవరించలేదని అన్నారు. ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని జీతాలు మాత్రం పెరగలేదని అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఆలోచించడం లేదని అన్నారు. వారికి సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. అదే విధంగా భవన నిర్మాణ కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ సమస్యలు పరిష్కరించాలని,జిల్లాలో కార్మిక శాఖ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు. ఆర్.ఎఫ్.సి.ఎల్.కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు లేవని అదేవిధంగా కార్మికులపై అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పదుతున్నరని అన్నారు. అందుకే ఈ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 6న అన్నీ జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా రేపు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపేందర్, శివ కుమార్, హేమలత, సంగీత, కల్యాణి, ఒదమ్మ, పద్మ, స్వరూప, అనిత, జ్యోతి, స్వప్న, లోకేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీ సంఘం గౌరవధ్యక్షుడినియామకం

**అగ్నిధారన్యూస్. మందమర్రి మండలం మార్చి 5 :** తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో..జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి,ఎంపీ వంశీ సేవలను ప్రశంసించారు. ప్రజల సంక్షేమానికి వారు తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని సంఘం ప్రతినిధులు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా బండి సదానందం యాదవ్ను సంఘ గౌరవాధ్యక్షుడిగా నియమించి నట్లు ప్రకటించారు. సభలో పాల్గొన్న సంఘ సభ్యులు మాట్లాడుతూ..వివేక్ వెంకటస్వామి,వంశీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి వేగంగా జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా నిర్మాణ రంగంలో కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వ పరంగా అనేక చర్యలు తీసుకుంటున్నారని,వారికి మరిన్ని అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని ప్రశంసించారు. గౌరవాధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన బండి సదానందం యాదవ్ మాట్లాడుతూ..తాపీ మేస్త్రీల సంక్షేమం కోసం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ సహకారంతో కార్మికుల హక్కులు,జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు.



# వైభవంగా క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వేడుకలు..

**అగ్ని ధార న్యూస్. మార్చి 5, మందమర్రి మండలం.:** ప్రత్యేక ఆకర్షణగా ప్రజా కవులు యూట్యూబ్ స్టార్స్ క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో.. మంగళవారం రాత్రి నిర్వహించిన క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ - 2025 అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భేరి ఈశ్వర్, కవి గాయకులు ఓయూ జేఏసీ నేత డాక్టర్ దరువు ఎల్లన్న, కవి గాయకులు డాక్టర్ తీన్మార్ రవి, అంజనీపుత్ర డైరెక్టర్ పిల్లి రవి, కాంగ్రెస్ యువ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, యూట్యూబ్ స్టార్స్ సందీప్ సక్సేనా, రౌడీ రాజేష్ , కోటి అమూల్య, మొగిలిపాక స్నేహ, దేవికా రాణి, నీతు క్వీన్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రజా కవి, ఓయూ జేఏసీ నేత డాక్టర్ దరువు ఎల్లన్న మాట్లాడుతూ.. మందమర్రి మట్టిగడ్డకు ఒక ప్రత్యేకత ఉన్నదని తెలంగాణలో జరిగిన ప్రతి ఉద్యమానికి ఈ ప్రాంతం అండగా ఉందని ఆయన



అన్నారు. కళాకారులు తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని తెలంగాణ ఉద్యమాన్ని గ్రామ గ్రామాన తీసుకెళ్లిన తెలంగాణ ధూమ్ ధామ్ ఇదే గడ్డపై ప్రారంభమైందన్నారు. తెలంగాణ జానపద కళాకారులు ప్రపంచమే నివ్వెరపోయేలా యూట్యూబ్ రంగాన్ని శాసిస్తున్నారని, సినిమా సినిమా పాటలతో పోటీపడి రాణిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయా రంగాల్లో రాణిస్తూ సేవలందిస్తున్న 50 మంది కి క్రేజీ స్టార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వారికి అందజేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా సాంస్కృతిక సమాఖ్య వ్యవస్థాపకులు వై ఉమామహేశ్వరరావు అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో తెలంగాణ ధూమ్ ధామ్ వ్యవస్థాపకులు అంతడుపుల నాగరాజు, అకాడమీ ప్రధాన కార్యదర్శి నరేష్, అధ్యక్షులు పులిపాక శ్రీనివాస్, బండ శాంకరి, ఉప్పులేటి గోపిక, రేగుంట చంద్రశేఖర్, సీనియర్ కళాకారులు ప్రభాకర్, రాజేశ్వర్, హనుమాండ్ల మధు, రాకం సంతోష్, క్రేజీ విజయ్, ఆసం కళ్యాణ్, ఉప్పులేటి రాజమౌళి, కల్వల శ్రీనివాస్, రమేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**అగ్నిధార న్యూస్ సుల్తానాబాద్:** తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం సుల్తానాబాద్ మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన చేసి మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల




సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తామని కనీస వేతనం 26000 ఇస్తామని తన ఎన్నికల ప్రణాళికలో పేర్కొంది. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచిన ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్న మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని అదేవిధంగా సుల్తానాబాద్ మున్సిపల్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు మూడు సంవత్సరాల పి.ఎఫ్ ఈఎస్ఐ సంస్థలకు కట్టవలసిన డబ్బులు కట్టకపోవడంతో కార్మికులు వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం అందడం లేదని పిఎఫ్ డబ్బులు లోన్ తీసుకోవడానికి అవకాశం లేకుండా పోయిందని ఆయా సంస్థలకు చెల్లించవలసిన డబ్బులు మున్సిపల్ అధికారులు వెంటనే చెల్లించాలని పెరిగిన వేతనాలను ఎరియర్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మార్చి 6న జిల్లా కలెక్టర్ వద్ద జరిగే ధర్నాలో కార్మికులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మున్సిపాలిటీ యూనియన్ నాయకులు న్యాతరి రమేష్, మల్లేష్, సురేష్, లక్ష్మణ్, మల్లేష్, రామ్మూర్తి ,లక్ష్మి ,మధు, నర్సింగం, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్యను పరిష్కరిస్తా

### వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న ఆదర్శ డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యను పరిష్కరిస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్యపై కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యేను ఆయన నివాసంలో కలిశారు. ఈ



సందర్భంగా కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, కాలనీ ప్రజలు మంచినీటి కోసం నిత్యం ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వేసవికాలం రావడంతో కాలనీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వెంటనే బోర్లు వేయించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడారు. డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ నీళ్లు, బోర్ల ద్వారా వాడుకుంటున్న నీళ్ల గురించి కాలనీకి వెళ్లి విచారణ చేసి తమకు సమాచారం ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. కాలనీలో మంచినీటి సమస్య రాకుండా చూస్తానని ఎమ్మెల్యే కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ ను కాలనీ అభివృద్ధి కమిటీ నాయకులు ఫోన్లో సంప్రదించగా గురువారం కాలనీకి వచ్చి మంచినీటి సమస్యను పరిశీలించి పరిష్కారం చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు మండ్ల రాజు, గోపాలకృష్ణ, జర్నలిస్ట్ నిరంజన్, తిరుపతి, జమ్మ్మా, సాయిలీల, బలరాం వెంకటేష్, విష్ణు సాగర్, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## మూడవ డివిజన్ అన్నపూర్ణ కాలనీలో లైటింగ్ ఏర్పాటు

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు మూడవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదునూరి మల్లేష్ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీ మెయిన్ రోడ్లో మున్సిపల్ అధికారులతో లైటింగ్ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సందర్భంగా ఈదునూరి మల్లేష్ మాట్లాడుతూ, ప్రజలకు రహదారులపై రాత్రి సమయంలో భద్రత కల్పించేందుకు సరైన లైటింగ్ వ్యవస్థ అవసరమని, కాలనీవాసుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మార్గ దర్శకంలో ఈ చర్యలు చేపట్టామని తెలిపారు. అన్నపూర్ణ కాలనీ నివాసితులు రోడ్లపై తగినంత రోడ్డు లైట్లు లేకపోవడం వల్ల రాత్రివేళ ప్రమాదాలు,అసౌకర్యాలు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు మున్సిపల్ అధికారులను సమీక్షించి లైట్లు ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాగే, అభివృద్ధి కార్యక్రమాలు ఇది మాత్రమే కాకుండా,రోడ్ల మరమ్మతులు, డ్రైనేజీ సమస్యలు, మంచినీటి సరఫరా వంటి ప్రజా అవసరాలను కూడా గుర్తించి త్వరలోనే వీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు ఎమ్మెల్యే నాయకత్వంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పార్టీ నాయకులు, కాలనీవాసులు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

## చీకటిని చీల్చేది చదువు ఒక్కటే

### - భారతీయ బౌద్ధ మహాసభ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు అశోక్

**అగ్నిధార న్యూస్,( ఆసిఫాబాద్ ):** మనిషి చీకటి జీవితాన్ని చీల్చే సాధనం చదువు ఒక్కటే నని డాక్టర్ అంబేద్కర్ రుజువు చేశారని ,మనం కూడా మన పిల్లలను బాగా చదివించాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. మంగళవారం వాంకిడి మండలంలోని లక్మి నగర్ లో నిర్వహించిన శ్రామినేర్ శిబిరం శిక్షణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని మన పిల్లలను ఉన్నంత చదువులు చదివి గొప్ప వారిగా తీర్చి దిద్దాలని అన్నారు. అనంతరం మహారాష్ట్ర లోని నాగపూర్ పట్టణానికి చెందిన బౌద్ధ గురు భధాంతే భంతె దమ్మ సారధి మాట్లాడుతూ బుద్ధి మార్గం శాంతితో నడుస్తూ అంబేద్కర్ ఆలోచనలతో ముందుకు పోయినట్లు అయితే ప్రతి మనిషి జీవితం బాగు పడుతుందని అన్నారు.అనంతరం నాగపూర్ పట్టణానికి చెందిన బౌద్ధ గురువులు రాహుల్ బోధి, భంతే నిబ్బాణ్,మండల బౌద్ధ మహాసభ అధ్యక్షులు జయరాం,అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్,మాట్లాడగా బౌద్ధ సమాజ్ అధ్యక్షులు విలాస్,రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్, నాయకులు రోషన్ ఉప్రే ,జైపాల్,ముకుండ్ రావు, శివాజీ, కుమార్, రాజేశ్వర్, మహిళ మండలి సభ్యులు తదితరులు , పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలన

### - రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్
### - ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు
### - పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎన్ ఎన్ ఎస్-2023 అమలు

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల , రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ఓ ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## బదిలీ పై వెళుతున్న అధికారికి ఘన సన్మానం




**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం మార్చి 5:** మందమర్రి ఏరియ, జనరల్ మేనేజర్ కార్యాలయంలోని, కాన్ఫరెన్స్ హాల్లో లో ఇంచార్జ్ జి.ఎం అబ్దుల్ ఖాదీర్,అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. మందమర్రి ఏరియా లో విధులు నిర్వహిస్తున్న ఎస్టేట్ ఆఫీసర్ శ్రీమతి స్వప్న మందమర్రి ఏరియా నుండి పదోన్నతి పై మణుగూరు ఏరియాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా, మందమర్రి ఏరియా ఇంచార్జ్ జనరల్ మేనేజర్ అబ్దుల్ ఖాదీర్, ఉన్నతాధికారులు జ్ఞాపికను అందజేసి, శాలువా కప్పి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా.. ఇన్చార్జ్ జి.ఎం మాట్లాడుతూ..ప్రతి ఒక్క అధికారికి ఉన్నత పదవులు రావడం ఉన్న స్థలము నుండి వేరొక స్థలంలోకి బదిలీపై వెళ్లడం అనివార్యం అని అన్నారు, ఈ సందర్భంగా శ్రీమతి స్వప్న మందమర్రి ఏరియాకు చేసిన సేవలను కొనియాడారు. అలాగే మందమర్రి ఏరియా కు గోలేటి నుండి మందమర్రి ఏరియాకు ఎస్టేట్ ఆఫీసర్ గా విచ్చేసిన శ్రీమతి నవనీతంకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో.. ఇంచార్జ్ ఎస్.ఓ.టు జి.ఎం రవీందర్ , జనరల్ మేనేజర్ కార్యాలయం,అన్ని గనుల,అన్ని డిపార్ట్మెంట్ల హెచ్.ఓ.డి లు, అధికారులు, పాల్గొన్నారు.

## రాజీమార్గమే రాజ మార్గము

8 మార్చి రోజున జాతీయ లోక్ అదాలత్ ఉన్నందున కక్షిదారులు మీపై గోదావరిఖని 2 టౌన్ పోలీస్ స్టేషన్లో అయినటువంటి ఐపిసి కేసుల, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు ,ఈ పెట్టి, టౌన్యూషన్స్ ,సిటీ పోలీస్ యాక్ట్ ,మాస్క్ కేసులు, గేమింగ్ కేసులు, మోటార్ వెహికల్ యాక్ట్ కేసులను కోర్ట్ కల్పించినటువంటి జాతీయ లోక్ అదాల త్నుసద్వినియోగం చేసుకొని మీపై ఉన్న కేసులను కోర్టులో రాజీ చేసుకోగలరు. పెండింగ్లో ఉన్న కేసుల సామరస్య పరిష్కారాలను సులభతరం చేయడానికి లోక్ అదాలత్లు న్యాయ వ్యవస్థలో అంతర్భాగం, సామరస్య పరిష్కారాలను వేగవంతం చేయడానికి మరియు ప్రత్యామ్నాయ వివాద




పరిష్కారాన్ని మెరుగుపరుస్తాయి. సమాజంలోని అన్ని వర్గాలకు అందుబాటులో మరియు సమర్థవంతమైన న్యాయం అందించాలనే నిబద్ధతకు అనుగుణంగాలోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది. కోర్టు ముందు పెండింగ్లో ఉన్న కేసులను త్వరిత పరిష్కారానికి వీలుగా ఉంటుంది. కేసులను రాజి చేసుకోవడంలో సమయం ఆదా అవుతుంది , ప్రజలకు తక్కువ ఖర్చుతో న్యాయం జరుగుతుంది, సత్వర సమస్య పరిష్కారం అవుతుంది. కావున ఇట్టి అవకాశాన్ని వినియోగించు కోగలరని 2టౌన్ సిఐ ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రోత్సాహం ఉంటే విద్యార్థులు అద్భుతాలు సృష్టిస్తారు

– మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** ప్రోత్సాహాన్ని అందిస్తే విద్యార్థులు చిన్న వయసులోనే అద్భుతాలను సృష్టిస్తారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని సి. విరామన్ పాఠశాలలో బుధవారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల వారు నిర్వహించిన వైద్య విజ్ఞాన ప్రదర్శన పలువురిని ఆకట్టుకుందని పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను నిర్వర్తించడం వల్ల విద్యార్థులకు శాస్త్రీయ ఆలోచనలు కలుగుతాయని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు ఏర్పాటు చేసిన వారి నైపుణ్యాలను చూసి తెలంగాణసంస్కృతులను, వృత్తి నైపుణ్యాలను,ఆధునిక కాలంలో నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న పలు అంశాలను విద్యార్థులు కన్నులకు కట్టినట్లు రూపొందించారని,విద్యార్థుల సృజనాత్మకతను చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించి వారిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీస్తే ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారు అని కొనియాడారు. ఇంత గొప్పగా వైద్య విజ్ఞాన ప్రదర్శన నిర్వహించిన పాఠశాల యాజమాన్యాన్ని,అధ్యాపక బృందాన్నిఅభినందించారు. ఆయన వెంట వాకిటిశ్రీధర్, నందిమల్ల అశోక్, ప్రేమ్ నాథ్ రెడ్డి,కంచరవి,శివ లక్ష్మణ్, పాఠశాలకరస్పాండెంట్ డాక్టర్ మురళీధర్, డాక్టర్ శారద, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్. సిద్ధార్థ, డాక్టర్.మౌనిక, సత్తార్,నవీన్ కుమార్, షబానా, జనజ్వాల. రాధాకృష్ణ, గంధంనాగరాజుతదితరులు పాల్గొన్నారు.

## నిఘా నీడలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం..

**హైదరాబాద్ :** ఇంటర్ వార్షిక పరీక్షలు తొలిరోజు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూడు గంటలపాటు పరీక్షలు నిర్వహిస్తారు. విద్యార్థులను కాస్త ముందుగానే అంటే 8 గంటలకే సెంటర్‌లోకి అనుమతించారు. అలాగే 9.05 గంటలకు వచ్చిన విద్యార్థులను కూడా అధికారులు పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు.. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాతంగా మొదలయ్యాయి. బుధవారం ఉదయంఇంటర్ ఫస్టియర్ విద్యార్థులకు రెండో భాష పేపర్ 1కు పరీక్ష జరిగింది. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మొత్తం మూడు గంటల వరకు పరీక్ష జరగగా.. విద్యార్థులను గంట ముందు నుంచే అంటే ఉదయం 8 గంటల నుంచే పరీక్ష కేంద్రాల్లోకి అనుమతించారు. ఇక పరీక్ష మొదలయ్యాక 9.05 నిమిషాలకు వచ్చిన విద్యార్థులను కూడా పరీక్షకు అనుమతించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడా ఎలాంటి అవాంతరాలు లేకుండా మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. తొలిరోజు పరీక్షలు రాసేందుకు వచ్చిన విద్యార్థులకు వాచ్‌లు, సెల్‌ఫోన్లు, క్యాలిక్యులేటర్లు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలను లోనికి అనుమతించలేదు. ప్రతి పరీక్షా కేంద్రంలోనూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు నేటి నుంచి మార్చి 19వ తేదీ వరకు జరగనున్న సంగతి తెలిసిందే.అలాగే మార్చి 6 నుంచి అంటే రేపట్నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. వీరికి మార్చి 20వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయి. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 9,96,971 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. వీరిలో ఫస్టియర్‌లో విద్యార్థులు 4,88,448 మంది, సెకండియర్ విద్యార్థులు 5,08,523 మంది ఉన్నారు. ఇక గతంలో ఫెయిలైన విద్యార్థులు 67,735 మంది కూడా ఈసారి పరీక్షలకు హాజరవుతున్నారు. మొత్తం 1,532 పరీక్ష కేంద్రాల్లో 29,992 మంది ఇన్విజిలెటర్లు, 72 మంది ఫ్లయింగ్‌స్క్వాడ్, 124 సిట్టింగ్ స్క్వాడ్‌లతోపాటు, అబ్జర్వర్లు కూడా ఇంటర్ పరీక్షల విధుల్లో పాల్గొంటున్నారు. ఇక పరీక్షకేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో బీఎన్ఎస్ 163 (144 సెక్షన్) అమల్లో పెడుతున్నారు. ఇది మార్చి 20వ తేదీ వరకు కొనసాగుతుంది. సీసీ కెమెరాల నీడలో పోలీసు బందోబస్తు మధ్య పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. ఎక్కడా ఎలాంటి అవాంచిత సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి నిఘా పెట్టినట్లు అధికారులు తెలిపారు.

## అక్క కళ్లల్లో ఆనందం కోసం

**హైదరాబాద్ :** హైదరాబాద్ మలక్‌పేటలో వివాహిత శిరీష మర్డర్ కేసులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. శిరీషకు మత్తుమందు ఇచ్చి చంపిన భర్త, ఆయన సోదరి చంపినట్లు పోలీసులు గుర్తించారు. భర్త వినయ్‌తో పాటు సోదరి సరితను పోలీసులు అరెస్టు చేశారు. సరిత అక్రమ సంబంధం బయట పెట్టినందుకే శిరీషను హత్య చేసినట్లు తెలుస్తోంది. తన అక్రమ సంబంధం గురించి అందరికీ చెబుతోందని శిరీషతో సరిత గొడవ పడింది. కొద్ది నెలల క్రితం అమెరికా నుంచి వచ్చింది సరిత. ప్రస్తుతం ఒకే ఆస్పత్రిలో శిరీష, సరిత నర్సులుగా పనిచేస్తున్నారు. అందరూ కలిసి ఒకే ఇంట్లో ఉంటుండడంతో శిరీషకు సరిత మత్తుమందు ఇచ్చి చంపేసినట్లు పోలీసుల విచారణలో గుర్తించారు.హత్య విషయం తెలిసినా దాన్ని బయటపెట్టకుండా తన సోదరితో కలిసి శిరీష మృతదేహాన్ని భర్త వినయ్ మాయం చేయాలనుకున్నట్లు పోలీసులు గుర్తించారు. శిరీషకు మత్తుమందు ఇచ్చి, స్పృహ కోల్పోయిన తర్వాత ఊపిరాడకుండా చేసి చంపినట్లు పోలీసులు తేల్చారు. హత్యను సహజ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు సరిత, వినయ్. శిరీష చనిపోయిన అనంతరం గుండెపోటు వచ్చిందంటూ శిరీష మేనమామకు వినయ్ ఫోన్ చేశాడు. తాను వచ్చేవరకు మృతదేహాన్ని అక్కడే ఉంచాలని మేనమామ చెప్పాడు. శిరీష మేనమామ వచ్చేలోపే డెడ్ బాడీని తరలించడంతో అనుమానం వచ్చింది.పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సీసీ కెమెరాల ద్వారా అంబులెన్స్‌ని మేనమామ ట్రేస్ చేసి పట్టుకున్నారు. మృతదేహానికి పోస్ట్ మార్టమ్ చేసిన డాక్టర్లు.. హత్యగా ప్రాథమిక నిర్ధారణకొచ్చారు. దీంతో అక్కను తమ్ముడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

## సైబర్ నేరాల, సైబర్ భద్రతపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల :** సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సైబర్ నేరాలపై అవగాహన

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో నకిరేకల్ ఎమ్మెల్యే

**హైదరాబాద్ :** సైబర్ నేరగాళ్లు రెచ్చిపోయారు. ఏకంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను టార్గెట్ చేశారు. ఆయన సోషల్ మీడియా ఫ్లాట్‌ఫామ్స్ నుంచి ఫొటోలు సేకరించిన కేటుగాళ్లు.. వాటిని మార్ఫింగ్ చేసి న్యూడ్ కాల్స్ చేసినట్టు వీడియో తయారు చేశారు. ఆ వీడియోను వాట్సాప్ ద్వారా ఎమ్మెల్యే వీరేశంకు పంపి, డబ్బులు డిమాండ్ చేశారు. లేదంటే వీడియోను సోషల్ మీడియాలో అప్లోడ్ చేస్తామంటూ బ్లాక్‌మెయిల్ చేశారు. దాంతో ఆయన పోలీసులను ఆశ్రయించారు.వివరాల్లోకి వెళ్తే.. నకిరేల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే వేముల వీరేశంను సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. దీంతో ఆయన కాల్ లిఫ్ట్ చేయడంతో.. అవతలి వ్యక్తి నగ్నంగా కాల్ మాట్లాడారు. ఇంతలో కేటుగాళ్లు స్క్రీన్ రికార్డు చేసి మళ్లీ ఆయనకే పంపారు.. వీడియో విషయంపై బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. ఆయన స్పందించక పోవడంతో ఆ వీడియోను సదరు కాంగ్రెస్ నేతలకు పంపారు.ఈ నేపథ్యంలో సదరు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు వీరేశంకు ఫోన్ చేయడంతో ఖంగుతిన్నారు. దీంతో నేరగాళ్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు పోలీసులు.ఇదిలా ఉంటే.. సైబర్ క్రైమ్.. ఈ పేరు వింటేనే వణుకుపుడుతోంది. పెరుగిపోతున్న సాంకేతికతను మోసగాళు ఆసరాగా తీసుకుని అందిన కాడకి డబ్బులు దండుకుంటున్నారు. సులభంగా మనీ సంపాదించడంపై ఫోకస్ చేయడమే దీనికి ప్రధాన కారణం అని తెలుస్తుంది. గతంలో చోరీలు అంటే ఇంటి కిటికీలు, తలుపులు పగలగొట్టి బీరువాలో ఉన్న డబ్బును దొంగిలించేవారు. కానీ ఇప్పుడు కంప్యూటర్ల ముందు కూర్చొని కూడా కన్నాల వేయవచ్చని నిరూపిస్తున్నారు.సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పంథా ఎంచుకుంటున్నారు. కొంగొత్త మార్గాల్లో అమాయకులను మోసం చేస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఎన్నో రకాల మోసాలు వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. సైబర్ నేరగాళ్ల అమాయకులనే కాదు ప్రజా ప్రతినిధులను కూడా టార్గెట్ చేస్తున్నారు. తాజాగా ఓ ఎమ్మెల్యేపై అశ్లీల వీడియో కాల్స్‌తో సైబర్ నేరగాళ్లు ఎటాక్ చేశారు.నల్లగొండ జిల్లా నక్రేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సెల్‌ఫోన్‌లోకి చొరబడి సైబర్ ఎటాక్ చేశారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సోషల్ మీడియా అకౌంట్‌లో నుండి ఫోటోలను సేకరించిన సైబర్ క్రిమినల్స్.. స్క్రీన్ రికార్డు పర్సనల్ నెంబర్ వాట్సాప్ కి పంపి ఎమ్మెల్యేను






బెదిరించారు. చివరికి తనపై జరుగుతున్న సైబర్ ఎటాక్‌పై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు.నక్రేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం తన అనుచరులతో మాట్లాడుతున్న సమయంలోనే సైబర్ నేరగాళ్ల నుంచి వీడియో కాల్ వచ్చింది. ఒక్కసారిగా నగ్నంగా ఉన్న వ్యక్తి వీడియో కాల్‌లోకి రావడంతో కాల్ కట్ చేశారు వీరేశం. వీడియో కాల్ సైబర్ మోసగాళ్లు చేస్తున్నారని వెంటనే పసిగట్టిన వీరేశం.. వెంటనే కాల్ కట్ చేశారు. అంతటితో వదలని కేటుగాళ్లు వాట్సాప్ చాటింగ్ ద్వారా మెసేజ్‌లు పంపి ఎమ్మెల్యేను బెదిరించారు సైబర్ నేరగాళ్లు. వీడియోలు ఫోటోలు సోషల్ మీడియాలో అప్లోడ్ చేయాలా లేదంటే డబ్బులు పంపిస్తావా అంటూ బ్లాక్ మెయిల్ చేశారు. అప్రమత్తమైన ఎమ్మెల్యే వీరేశం పోలీసులను ఆశ్రయించాడు. పోలీసుల సలహాతో సైబర్ నేరగాళ్ల నెంబర్ ను ఎమ్మెల్యే వీరేశం బ్లాక్ చేశారు.గత ఏడాది అక్టోబర్ లో సైబర్ నేరగాళు ఎమ్మెల్యే వీరేశం పేరుతో డబ్బులు కావాలంటూ ఆయన సన్నిహితులకు వాట్సాప్ మెసేజ్‌లు చేశారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రజలను కోరారు. సైబర్ నేరాలు పట్ల అవగాహన కల్పించేందుకే రాష్ట్ర ప్రభుత్వం సెల్ ఫోన్ రింగ్ టోన్ ను పెట్టారని ఆయన చెప్పారు. సైబర్ నేరగాళ్ల వలలో ప్రజలు పడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫైబర్ నేరగాళ్ల విషయంలో ఆన్‌లైన్ గేమింగ్ విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వేముల వీరేశం సూచించారు. అయితే కన్నం మీ ఇంటికి కాదు.. మీకు, మీ బ్యాంకు ఖాతాకు.గతంలో ఈ మోసాలా భారినపడిన వారిలో యువకులు, మహిళలు ఉంటే.. ఇప్పుడు రాజకీయ నాయకులు, వృద్ధులు కూడా ఈ కోవకే వచ్చేశారు. అసలు సైబర్ మోసం లేని రోజు లేదు అన్నట్లు కాలం మారిపోయింది. మరి ఇందుకు గల కారణాలు ఏంటి..? మోసపోకుండా ఉండాలంటే ప్రజలు ఏవిధంగా అవగాహన చెందాలి. కాస్త కంప్యూటర్ పరిజ్ఞానం ఉండటమే అర్హత. నాలుగు ముక్కలు మాట్లాడి బురిడీ కొట్టించగలిగితే అదే ఆయుధం. ఇదీ సైబర్ నేరస్థులు అనుసరిస్తున్న పంథా.. మొన్నటి వరకు వివధ దేశాలు నగరాలకే పరిమితమైన కేటుగాళ్లు ఇప్పుడు చిన్న చిన్న పట్టణాలు, పల్లెలు, తండాలకు కూడా విస్తరించారు. ఏమరుపాటుగా ఉన్నారో సర్వ నాశనమే. ఏదైనా గుర్తు తెలియని నెంబర్‌తో మెసేజ్ కానీ, ఫోన్ కానీ వస్తే లిఫ్ట్ చేయకండి.. చేశారో.. డేంజర్‌లో పడ్డట్టే.. మీ మొబైల్‌లో డేటా మొత్తం వాళ్ల చేతికి వెళ్లిపోతుంది. ఇక న్యూడ్ వీడియోలు, మెసేజ్‌లతో డబ్బులు కోసం బెదిరించే ఛాన్స్ ఉంది. ఇలాంటివి ఏమైనా వచ్చిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

# ఫోన్ ట్యాపింగ్ కేసు న్యూట్విస్ట్

**హైదరాబాద్ :** తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో కీలక నిందితులను పట్టుకునేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు ఓ కొలిక్కి వచ్చినట్టు తెలుస్తోంది. సీబీఐ ద్వారా ఇంటర్ పోల్‌కు రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు చేరుకున్నాయి. నిందితుల్లో ప్రభాకర్‌రావు కెనడాకు పరారయ్యారు. మరొక నిందితుడు శ్రవణ్‌రావు బెల్జియంలో ఉన్నట్లు తెలుస్తోంది. రేపో మాపో వీరిని అరెస్ట్ చేసి హైదరాబాద్ కు తీసుకురావడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణలో రాజకీయంగా ప్రకంపనలు సృష్టించింది ఫోన్ ట్యాపింగ్ కేసు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కేసు నమోదు చేశారు పోలీసులు. ఇందులో కీలక నిందితులుగా భావిస్తున్న ప్రభాకర్‌రావు, శ్రవణ్ రావు జాడ తెలియరాలేదు. వీరిని పోలీసులు విచారిస్తే ఈ కేసుకు ముగింపు దశకు రానుంది. కాకపోతే వీరిద్దరు విదేశాల్లో చక్కర్లు కొడుతున్నారు. తాజాగా వీరిద్దరి గుట్టు రట్టయినట్టు తెలుస్తోంది.ఈ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో హైదరాబాద్ పోలీసులు ఇచ్చిన ఆధారాలను సీబీఐ అధికారులు పరిశీలించారు. దీంతో దర్యాప్తులో తమ వంతు సాయం అందించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు నిందితులపై రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేయాలని సీబీఐ నిర్ణయించింది. ఈ విషయాన్ని ఇంటర్ పోల్ కు తెలిపింది. దీంతో సీబీఐ ద్వారా రెడ్ కార్నర్ నోటీసు పత్రాలు ఇంటర్ పోల్‌కు వెళ్లాయి.ఈ కేసు గురించి తెలంగాణలో జరుగుతున్న పరిణామాలను నిందితులు తమ వేగుల ద్వారా ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటున్నారు. ఇద్దరి నిందితుల చుట్టూ ఉచ్చు బిగిస్తుందని తెలుసుకున్న వీరు, అమెరికా నుంచి మకాం మార్చినట్టు వార్తలు వస్తున్నాయి. అమెరికా నుంచి ప్రభాకర్‌రావు కెనడాకు వెళ్లినట్టు తెలుస్తోంది. మరొక నిందితుడు అమెరికా నుంచి



శ్రవణ్‌రావు బెల్జియం వెళ్లినట్టు పోలీసుల వర్గాల సమాచారం. సీబీఐ పంపిన రెడ్ కార్నర్ నోటీసులను ఇంటర్ పోల్ అధికారులు పరిశీలించారు. ఎందుకంటే ఇంటర్‌పోల్ ఏజెన్సీ ప్రతినిధులు 196 దేశాల ఇమ్మిగ్రేషన్ అధికారులను అలర్ట్ చేశారు. సీబీఐ అందించిన వివరాలను ఇంటర్ పోల్ అధికారులు వాటిని ఆయా ఆదేశాలను పంపినట్టు సమాచారం.నిందితులు ఏ దేశం పౌరసత్వం ఉన్నప్పటికీ, వారిని అరెస్టు చేసి విచారించే అధికారం ఇంటర్‌పోల్‌కు ఉందని ఓ పోలీసు అధికారి చెబుతున్నారు. ఇంటర్ పోల్ నుంచి రెడ్ కార్నర్ నోటీసులు జారీ అయితే వీరిద్దర్నీ ఇండియాకు రప్పించే ప్రయత్నాల్లో హైదరాబాద్ పోలీసులు నిమగ్నమయ్యారు.తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు నమోదు తర్వాత అమెరికాకు వెళ్లిపోయారు ప్రభాకర్ రావు, శ్రవణ్‌రావులు. హైదరాబాద్ పోలీసులు పలుమార్లు నోటీసులు ఇచ్చినప్పటికీ.. ఏదో ఒక కుంటి సాకు చెబుతూ తప్పించుకునే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు కూడా. అనారోగ్యం వల్ల అమెరికాలో ఉంటున్నానని మొన్నటివరకు సాకులు చెప్పారు ప్రభాకర్‌రావు. ఇక శ్రవణ్‌రావు అయితే అమెరికా నుంచి దుబాయ్‌కి చక్కర్లు కొడుతున్నట్లు ఆ మధ్య కొందరు రాజకీయ నేతలు ఓపెన్‌గా చెప్పుకొచ్చారు. వీరు చిక్కితే ట్యాపింగ్ కేసు లోగుట్టు బయటపడడం ఖాయమన్నమాట.

# నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

### జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

### నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం

¶ · ·పోలీస్ జగిలాలు నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయని,శిక్షణా సామర్థ్యం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తో కలిసి కలెక్టర్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఎస్ ఆర్ ఎస్ పీ క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగిందన్నారు. వీటి అధిక సామర్థ్యం, విశ్వసనీయత, ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయని తెలిపారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను



పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయన్నారు. మాదకద్రవ్యాలు , బాంబులు, ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటాయిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో, ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీయమైనది అని అన్నారు. పోలీస్ జగిలాలకు అధునాతన శిక్షణ, వైద్య సంరక్షణ, తగిన సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు.

ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కు జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించిన డాగ్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, ఆర్ ఎస్సై లు, డాగ్స్ హాండ్లర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





## శ్రీలీల వల్ల 'ధమాకా' ఆడడమేంటి?

మాస్ రాజా రవితేజ కెరీర్లో బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం.. ధమాకా. మిక్స్ టాక్, యావరేజ్ రివ్యూస్‌తో మొదలైన ఈ చిత్రం.. ఎవ్వరూ ఊహించని విధంగా రూ.100 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి ఆశ్చర్యపరిచింది. ఐతే టాక్, రివ్యూలు గొప్పగా లేకపోయినా తట్టుకుని ఈ సినిమా అంత పెద్ద విజయం సాధించడానికి ఇందులోని పాటలు, శ్రీలీల గ్లామర్-డ్యాన్సులు ముఖ్య కారణం అనే చర్చ అప్పట్లో జరిగింది. ఇదే మాట ఆ సినిమా రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ దగ్గర ప్రస్తావిస్తే అతను ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. కేవలం హీరోయిన్ గ్లామర్, డ్యాన్సుల వల్ల సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. శ్రీలీల 'ధమాకా' తర్వాత కూడా చాలా సినిమాలు చేసింది కదా.. వాటిలోనూ అందంగా కనిపించింది, అదిరిపోయే డ్యాన్సులూ వేసింది.. మరి అవన్నీ హిట్టయ్యాయా అని అతను ప్రశ్నించాడు. ఏ సినిమా అయినా బాగా ఆడిందీ అంటే అందుకు ప్రధాన కారణం కథేనని ప్రసన్న కుమార్ అభిప్రాయపడ్డాడు. ఒక సినిమాలో పాటు మహా అయితే 20 నిమిషాలు ఉంటాయని.. ఆ 20 నిమిషాలు ప్రేక్షకులకు మంచి ఫీలింగ్ వస్తే సినిమా ఆడేస్తుందా అని అతను ప్రశ్నించాడు. మిగతా రెండు గంటల పాటు కథను ఆసక్తికరంగా నడిపిస్తేనే ప్రేక్షకులు ఎంగేజ్ అవుతారని అతనన్నాడు. కథ బాగుండి అది సినిమాను డ్రైవ్ చేస్తే.. హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులు లాంటివి బోనస్ అవుతాయని.. సినిమా ఇంకా పెద్ద స్థాయికి వెళ్లడానికి తోడ్పడతాయని ప్రసన్న అభిప్రాయపడ్డాడు. అంతే తప్ప హీరోయిన్ గ్లామర్, డ్యాన్సులతో ఏ సినిమా ఆడదన్నాడు.

## ఒకప్పుడు టాలీవుడ్ లవర్ బాయ్..

### ఇప్పుడేమో సినిమాలకే దూరం..

టాలీవుడ్ నటుడు తరుణ్ గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. దిగ్గజ నటి రోజా రమణి, నిర్మాత చక్రపాణి దంపతుల కుమారుడైన తరుణ్ గురించి అందరికీ తెలిసిన విషయమే. బాలనటుడిగా వెండితెరపై తన ప్రస్థానాన్ని ప్రారంభించిన తరుణ్, చిన్న వయసులోనే సినీ రంగంలోకి అడుగుపెట్టాడు. తెలుగు, తమిళం, మలయాళం అని తేడా లేకుండా అన్ని భాషల్లో నటించి ప్రేక్షకులను మెప్పించాడు. ఇక బాలకృష్ణ ఆదిత్య 369 సినిమాతో పాటు వెంకటేశ్ సూర్య ఐపీఎస్ వంటి చిత్రాలు తరుణ్‌కి బాలనటుడిగా మంచి గుర్తింపును తెచ్చిపెట్టాయి. అయితే బాల నటుడిగానే కాకుండా కొన్ని రోజులు క్రికెటర్‌గా రాణించిన తరుణ్ 2000 సంవత్సరంలో నువ్వేకావాలి చిత్రంతో హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. తొలి సినిమాతోనే బ్లాక్ బస్టర్ సాధించడమే కాకుండా టాలీవుడ్‌లో స్టార్ నటుడిగా ఎదిగాడు. ఆ తర్వాత 'నువ్వు లేక నేను లేను', 'నువ్వే నువ్వే' వంటి సూపర్ హిట్‌లను అందుకున్నాడు. అయితే కెరీర్‌లో ఎక్కువగా ప్రేమకథా చిత్రాలపైనే దృష్టి సారించిన తరుణ్ లవర్ బాయ్‌ని ఇమేజ్‌ని తెచ్చుకోగా.. మాస్‌లో ఇమేజ్‌లో మాత్రం విఫలమయ్యాడు. దీంతో డిఫరెంట్‌గా ట్రై చేద్దాం అనుకున్న ప్రతిసారి ఆయన పరజయాలు చవిచూశాడు. ఇక చివరిగా ఆయన నటించిన చిత్రం ఇది నా లవ్ స్టోరీ. 2018లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌ని నమోదు చేసింది. ఇక అప్పటినుంచి సినిమాలకు దూరంగా ఉంటూ వస్తున్నాడు తరుణ్. ఇక సినిమాలకు దూరమైన తరుణ్ ప్రస్తుతం బిజినెస్ రంగంలోకి దిగినట్లు తెలుస్తుంది. ఇక సినిమాలు వదిలేసిన తరుణ్ లైఫ్‌లో కూడా ఒక లవ్‌స్టోరీ ఉన్నట్లు తెలుస్తుంది. తరుణ్ నువ్వే కావాలి సినిమా సమయంలో ఒక హీరోయిన్‌తో డేటింగ్‌లో ఉన్నట్లు అప్పట్లో వార్తలు వచ్చాయ. సినిమా షూటింగ్ సమయంలో వీరిద్దరి మధ్య సన్నిహిత స్నేహం ఏర్పడినట్లు, అది తర్వాత ప్రేమగా మారి విడిపోయే స్థాయికి వచ్చిందని కొన్ని గాసిప్‌లు వచ్చాయి. అయితే, ఈ విషయంపై తరుణ్ లేదా ఆ నటి నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఈ సినిమా తర్వాత ఎవరి కెరీర్ వారు చూసుకున్నారని సమాచారం. అయితే తరుణ్ ఆ హీరోయిన్‌ను మర్చిపోయి ఆ బాధ నుంచి కోలుకోవడానికి చాలా కాలం పట్టిందని ఇండస్ట్రీలో టాక్.



## అఖిల్ ఫ్యాన్స్‌కు గుడ్ న్యూస్..

### ఓటీటీకి 'ఏజెంట్'

టాలీవుడ్ యంగ్ హీరో అక్కినేని అఖిల్ నటించిన ఫుల్ యాక్షన్ చిత్రం 'ఏజెంట్'. 2023 ఏప్రిల్ 28న థియేటర్లలో రిలీజైన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద బోల్తా కొట్టింది. సురేందర్ రెడ్డి డైరెక్షన్‌లో తెరకెక్కించిన ఈ మూవీలో మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి కీలక పాత్రలో కనిపించారు. ఇందులో అఖిల్ సరసన సాక్షి వైద్య హీరోయిన్‌గా మెప్పించింది. అయితే అభిమానుల భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా డిజాస్టర్‌గా నిలిచింది. ఈ చిత్రాన్ని రూ . 70 కోట్లతో అనిల్ సుంకర ఈ చిత్రాన్ని నిర్మించారు. అయితే ఈ మూవీ విడుదలై దాదాపు రెండేళ్లు కావొస్తోంది. కానీ ఇప్పటివరకు ఓటీటీకి రాలేదు. గతంలో సోనీలివ్‌లో స్ట్రీమింగ్‌కు రానుందని ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాలతో ఓటీటీ రిలీజ్ వాయిదా పడుతూనే ఉంది. గతంలో పలుసార్లు డేట్స్ అనౌన్స్ చేసినప్పటికీ స్ట్రీమింగ్‌కు రాకపోవడంతో అఖిల్ ఫ్యాన్స్ తీవ్ర నిరాశకు గురయ్యారు. అయితే తాజాగా అఖిల్ అభిమానులకు ఎట్టకేలకు ఓ గుడ్ న్యూస్ వచ్చేసింది. తాజాగా ఏజెంట్ మూవీ ఓటీటీ స్ట్రీమింగ్ తేదీని ఖరారు చేశారు. మార్చి 14వ తేదీ నుంచి సోనీ లివ్‌లో స్ట్రీమింగ్ కానుందని వెల్లడించారు. ఈ విషయాన్ని ఓటీటీ సంస్థ సోనీ లివ్ అధికారికంగా ప్రకటించింది. దీంతో అక్కినేని ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## బ్యాడ్ డైరెక్టర్స్ గురించి ప్రశాంత్ నీల్



సౌత్ ఇండియాలోనే కాదు బాలీవుడ్ లోనూ చాలా క్రేజ్ ఉన్న దర్శకుల్లో ప్రశాంత్ నీల్ ఒకరు. కెజిఎఫ్ వల్ల ఆయన పేరు మారుమ్రోగిపోయింది. షారుఖ్ ఖాన్ పోటీని తట్టుకుని ఇమేజ్ లేని హీరోతో బ్లాక్ బస్టర్ సాధించడం గురించి అప్పట్లో బోలెడు మాట్లాడుకున్నారు. సలార్ సైతం భారీ విజయం నమోదు చేసుకుని ప్రభాస్ వన్ ఆఫ్ ది బెస్ట్ గా నిలిచింది. ప్రస్తుతం జూనియర్ ఎన్టీఆర్ తో డ్రాగన్ (ప్రచారంలో ఉన్న టైటిల్) పనిలో బిజీగా ఉన్న ఈ క్రేజీ డైరెక్టర్ ఇంకో పది నెలల్లో సరికొత్త ప్రపంచాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నాడు. ఇక బ్యాడ్ డైరెక్టర్స్ అని ఎవరిని అన్నాడో చూద్దాం. ఇటీవలే ఫిలిం స్టూడెంట్స్ కోసం అక్కినేని అమల నిర్వహించిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న ప్రశాంత్ నీల్ కొన్ని ఆసక్తికరమైన ముచ్చట్లు పంచుకున్నారు. " సినిమా చూడటం వేరు. తీయడం వేరు. 2014 ఉగ్రంకు ముందు ఇప్పటిదాకా సినిమాలు తీసినవాళ్లంతా బ్యాడ్ డైరెక్టర్స్ అనుకునే వాడిని. ఇండస్ట్రీలో నేనే మార్పు తేవాలని ఫీలయ్యేవాడిని. కానీ సెట్లోకి అడుగు పెట్టి షూటింగ్ స్టార్ట్ చేసి కొంత భాగం పూర్తయ్యాక అసలైన కష్టమంటే ఏంటో తెలిసొచ్చింది. నేను తీసింది పది మంది చూసినా చాలనుకునేవాడిని. టెన్నిస్ లాంటి ఫిలిం మేకింగ్ ని క్రికెట్ అనుకున్నా. పరిశ్రమలో టీమ్ వర్క్ ఉంటేనే విజయం వరిస్తుంది." చూశారుగా ప్రశాంత్ నీల్ తొలినాళ్లలో ఎలాంటి ఆలోచనలతో ఉన్నారో. సాధారణంగా ప్రాథమిక దశలో దర్శకుల ఆచరణలు ఇదే విధంగా ఉంటాయి. మనమే తోప్ అనుకుని కెమెరా, యాక్షన్ అంటూ మెగా ఫోన్ పట్టుకుంటారు. కానీ నీల్ చెప్పిన జీవిత సత్యం వింటే రియాలిటీ ఎంత భయపెట్టేలా ఉందో అర్థమవుతుంది.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com